WWW.nindam.co.in Andhrapradesh తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, ఫిబ్రవరి 11, 2024 | సంపుటి - 20 | సంచిక 154 | వెల - 6 | పేజీలు - 12

## ఏపీ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల

14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

మార్చి 6 వరకు దర ఖాస్తుల స్వీకరణ

ఏప్రిల్ 28న పరీక్ష నిర్వహణ

02



## అస్పష్ట రాజకీయాలు

### పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన, టిడిపి

వైసిపి పాలనపైనా ప్రజల్లో అసంతృప్తి

షర్మిల రాకతో వైకాపాకు ఇరకాటం



ఎపిలో అస్పష్ట రాజకీయాలు సాగుతున్నాయి. కులరాజకీయాలకు పావులు కదులుతున్నాయి. పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి ఎత్తులు వేస్తున్నాయి. వైసిపి పాలనపైనా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా కొనసాగింది. ఎపిలో వైకాపా అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్ప మరో కార్యక్రమం లేదన్న విమర్శలు ఉన్నాయి.

02



## పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

### త్వరలోనే నిర్ణయం ఉంటుంది

**కూటమిలో ఎక్కువ మంది ఉండాలి అనుకుంటున్నాం: అమిత్ షా**

పొత్తులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

## సముద్రతీరాల్లో కొట్టుకు వస్తున్న శవాలు

### వరుసగా రెండ్రోజుల్లో రెండు మృతదేహాలు

### అనుమానాస్పద కేసుగా పోలీసులు నమోదు

**బాపట్ల, నినాదం న్యూస్:** సందర్శకులతో సందడిగా ఉండాల్సిన బీచ్‌లలో వరుసగా మృతదేహాలు కొట్టుకొస్తుండటంతో స్థానికులు, టూరిస్టులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. బాపట్ల జిల్లా వాడరేవు, రామాపురం సముద్రతీరాల్లో రెండు రోజుల వ్యవధిలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి.. కొట్టుకొచ్చాయా..? లేక కొట్టి చంపేశారా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.. మృతదేహాలపై గాయాలు ఉండటం ఈ అనుమానాలకు మరింత ఊతమిస్తున్నాయి. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

02

## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

### పంజాబ్‌లో తమది ఒంటరి పోరాటమని స్పష్టీకరణ

అన్ని సీట్లకు పోటీ చేస్తామని వెల్లడి



2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మ తిరిగే షాకిచ్చారు.

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్:** పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు.

02

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు

### తొందరపడి ఎవరూ ప్రకటను చేయొద్దు

**పొత్తులపై జనసేన కీలక ప్రకటన**

**అమరావతి:** పొత్తులపై జనసేన కీలక ప్రకటన జారీ చేసింది. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు ఉంటాయని స్పష్టం చేసింది. పొత్తులపై స్పష్టత ఇస్తూ పవన్ కళ్యాణ్ పేరుతో జనసేన అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దని, జనసైనికులందరూ సంమయనం పాటించాలని సూచించింది. ప్రస్తుతం పొత్తులకు

02



## పోరాడాల్సిందిపోయి వంగివంగి దండాలా

### అధికార వైసిపి తీరుపై షర్మిల ఘాటు విమర్శలు

### వైఎస్సార్ పాలన అయితే జలయజ్ఞం ఎందుకుచేయరని నిలదీత

**బీజేపీపై దండయాత్ర చేయల్సిన అధికార పార్టీ నేతలు వంగి వంగి దండాలు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్టాన్రికి హోదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవని.. ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు..గాడిదలు కాస్తున్నారా అని విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్టాన్ని మోసం చేస్తుంటే.. ఒక్క రోజు కూడా ఆందోళన చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు రాజీనామా చేసి ఉంటే..హోదా వచ్చి ఉండేది కదా అని నిలదీశారు.**



బిజెపి మోసం చేస్తుంటే గాడిదలు కాస్తున్నారా



**నర్సీపట్నం,ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** బీజేపీ మీద దండయాత్ర చేయాల్సింది పోయి.. వంగి వంగి దండాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. నర్సీపట్నం నియోజకవర్గం ములగపుడి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కుంభ కర్ణుడని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు అని నిద్ర లేచాడని.. 25 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 6 వేల పోస్టులు వేశారని మండిపడ్డారు. మద్యపాన నిషేదం మిగితా 2 లో..

## ఎన్నికలలోపే బకాయిలు చెల్లించాలి

### వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలి

### ఏపీ జేఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్

**అమరావతి:** ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే తమకు బకాయిలు, మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీ జేఏసీ, అమరావతి నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల్లో మహిళల సంఖ్య 50 శాతం కంటే ఎక్కువగా ఉందని.. అందుకే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర , జిల్లాల మహిళా యూనిట్లను ఏర్పాటు చేసుకుందని తెలిపారు.

02

## కాంగ్రెస్ దరఖాస్తుల స్వీకరణ గడువు

### ఈ నెల 29 వరకు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం దగ్గరవుతున్న వేళ ఏపీసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతున్నట్లు వెల్లడించింది.

02

## ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

### ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం

### రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన

**పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం**



ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు.

05

## రూ.2.75 లక్షల కోట్లు

### తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్

తెలంగాణలో 2024`25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు.



03

## ఏపీ సెట్-2024 నోటిఫికేషన్ విడుదల

అమరావతి : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్)-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఏడాది కూడా ఆంధ్రా యూనివర్సిటీ సెట్ పరీక్షను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు ప్రతీయేట రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సెట్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలు ఆంధ్రా యూనివర్సిటీ చూస్తోంది. జనరల్ స్టడీస్‌తో పాటు 30 సబ్జెక్టుల్లో ఏపీ సెట్ పరీక్ష నిర్వహిస్తారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. పేపర్ 1 పరీక్ష జనరల్ పేపర్‌కి ఉంటుంది. టీచింగ్ అండ్ రిసెర్చ్ ఆప్టిట్యూడ్ అంశాల నుంచి ఈ పేపర్‌లో ప్రశ్నలు అడుగుతారు. పేపర్ 2 పరీక్ష సంబంధిత స్పెషలైజేషన్‌లో ఉంటుంది. ఆంత్రోపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్-అట్మాస్పియరిక్-ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, హిందీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్.. ఇలా మొత్తం 30 సబ్జెక్టులకు పరీక్ష ఉంటుంది. పరీక్షకు రెండు పేపర్లు ఉంటాయి. ఒకటే రోజున రెండు పేపర్లకు పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయిస్తారు. పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయించారు. మూడు గంటల వ్యవధిలో పరీక్ష రాయవల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. జనరల్/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు రూ.1200, బీసీ కేటగిరీకి చెందిన వారు రూ.1000, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ట్రాన్స్‌జెండర్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు రూ.700ల చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: ఫిబ్రవరి 14, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 6. పరీక్ష తేదీ ఏప్రిల్ 28గా నిర్ణయించారు.

## సముద్రతీరాల్లో కొట్టుకు వస్తున్న శవాలు

**మొదటిపేజీ తరువాయి**

చీరాల మండల పరిధిలోని వాడరేవు సముద్ర తీరంలో మూడు రోజుల క్రితం ఓ గుర్తు తెలియని మృతుదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. మృతదేహాన్ని చూసిన మత్స్యకారులు పోలీసులకు సమాచారం అందించారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి ఒడ్డుపై వేశారా.. లేక సముద్రంలో పారేశారా.. అన్న కోణంలో విచారిస్తున్నారు. మృతదేహంపై ఉన్న గాయాలను బట్టి చూస్తే.. హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు, రెండు రోజుల క్రితం వాడరేవు పక్కనే ఉన్న రామాపురం సముద్రతీరంలో మరో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఈ మృతదేహం కూడా ఒడ్డుపై పడి ఉంది. మృతదేహాన్ని గమనించిన మత్స్యకారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన పోలీసులకు మృతదేహం చీరాల ప్రాంతానికి చెందిన న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావుదిగా గుర్తించారు. మృతుడు నాగేశ్వరరావు ఆత్మహత్య కు పాల్పడ్డాడా? లేక ప్రమాదవశాత్తు చనిపోయాడా? అన్నది తేలాల్సిఉంది.. నాగేశ్వరరావును కూడా ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి పడేశారా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాడరేవు, రామాపురం బీచ్‌లలో రెండు రోజుల వ్యవధిలో రెండు మృతదేహాలు లభ్యం కావడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎక్కడో చంపేసి ఇక్కడకు తీసుకొచ్చి మృతదేహాలను పడేస్తున్నారా..? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

## కాంగ్రెస్ దరఖాస్తుల స్వీకరణ గడువు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం దగ్గరవుతున్న వేళ ఏపీసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతున్నట్లు వెల్లడిరచింది. ఈ నెల 29 వరకు గడువు పొడిగించింది. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల నుంచి ఏపీసీసీ దరఖాస్తులు స్వీకరిస్తోంది. అసెంబ్లీకి 175 స్థానాలకు 810 దరఖాస్తులు, 25 పార్లమెంట్ స్థానాలకు 110 దరఖాస్తులు వచ్చాయి. దీంతో దరఖాస్తు గడువును మరో 20 రోజుల పాటు పొడిగించి, పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. కాగా.. గత నెల 24 నుంచి అసెంబ్లీ, ఎంపీ స్థానాలకు పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ విజయవాడలో తొలి అప్లికేషన్ తీసుకున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైఎస్ షర్మిల ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు, ఆశావహుల దరఖాస్తుల స్వీకరణ, జిల్లాలలో పార్టీ పరిస్థితితో పాటు నూతన చేరికలు వంటి అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు.

# పొత్తులపై అస్పష్ట రాజకీయాలు

అమరావతి :
మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైకాపా పాలన కోసం కుటుంబ సభ్యులంతా పోరాడారు. అక్కడ జరిగిన ప్రచారంలో జయమ్మ, షర్మిల, భారతి కూడా పాల్గొన్నారు. ఎవరికి వారు జగన్‌ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు పాత్ర పోషించారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ గద్దెనెక్కారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సిఎంగా జగన్ తన కుటుంబ సభ్యులను అధికార పరిధికి దూరం పెట్టారు. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వదిలిన బాణంగా బయలుదేరారు. షర్మిల ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఆమె విమర్శలను తట్టుకోలేక పోతున్నారు. షర్మిల రాకతో ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ జవసత్వాలు నింపుకుంది. అందుకే ఎదురుదాడికి దిగుతున్నారు. ఇప్పటికే వైఎస్ అనుయాయులను కూడా దూరంగా పెట్టారు. గతంలో వైఎస్‌కు ఆత్మబంధువుగా కెవిపి రామచంద్రారవు, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారిని ముందునుంచే దూరం పెట్టారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకోలేదనే చెప్పాలి. నిజానికి జగన్ తలచుకుంటే షర్మిలకు, భారతిలకు పదవులు ఇవ్వడం పెద్ద లెక్క కాదు. కానీ అలా చేయలేదు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు, బంధువులు అందరికీ పదవులు కట్టబెట్టి కుటుంబ పాలనకు తెరతీసారు. చంద్రబాబు కూడా లోకేశ్‌ను తీసుకుని వచ్చారు. జగన్ అలా చేయకుండా షర్మిలను దూరం పెట్టబడం వల్ల ఆమె ఇప్పుడు పిసిసి చీఫ్‌గా జగన్ అక్రమాలను నిలదీస్తున్నారు. పదవులే కావాలంటే ఇవ్వడం జగన్‌కు పెద్ద సమస్య కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గతంలోనే అన్నారు. అంటే షర్మిల నాయకత్వం కోరుకుంటున్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తనకు తిరుగులేని విధంగా కొనసాగాలని జగన్ భావించారు. అందుకే రాజకీయాల నుంచి, అధికార పరిధి నుంచి తల్లి జయమ్మను, చెల్లి షర్మిలను దూరం చేశారని అనుకోవాలి. మరోవైపు కాంగ్రెస్‌ను పునరుత్తేజపర్చ డానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. వామపక్షాలు అడ్రస్ లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి జగన్ విషయంలోనే అసంతృప్తిగా వున్న కెవిపి కాంగ్రెస్‌లో వుంటూ చురుకైన రాజకీయాలకు ముందుకు వచ్చారు. ఉండవల్లి అడపాదడపా తన ఆలోచనలు బటయకు చెబుతున్నారు. దీనికితోడు ఎపిలో కుల రాజకీయాలు నడుస్తున్నాయి. రాజధాని లేదన్న భావన ప్రజల్లో బలంగానే ఉంది. ఈ క్రమంలో టిడిపి దూకుడు ప్రదర్శిస్తోంది. జనసేన మద్దతుతో అటు టిడిపి, ఇటు బిజెపి పట్టుదలగా ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో వీరంతా కలసి పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. బిజెపి కూడా పాదం మోపాలన్న తపనలో ఉంది. మొత్తంగా ఎపిలో రాజకీయాలు ఎవరికి అనుకూలమో..ఎవరికి ప్రతికూలమో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది.

### ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. చంద్రబాబు ఢల్లీపర్యటన తర్వాత పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. పొత్తులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో త్వరలోనే ఎన్డీఏలోకి కొత్త మిత్రులు వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలకే ఫ్యామిలీ ప్లానింగ్ కానీ రాజకీయాల్లో కూటమిలో ఎంత మంది సభ్యులుంటే అంత బలమని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమిలోని మిత్రులను తామెప్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. ఎన్డీఏ కూటమిలో నుంచి టీడీపీ, అకాలీదళ్, శివసేన పార్టీలు గతంలో బయటకు వచ్చేశాయి. 2014 ఏపీ శాసనసభ ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ వారికి మద్దతు ప్రకటించింది. 2019 లో ఏపీ శాసన సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీచేశాయి. ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. ఏపీలో జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తుపై రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల మధ్య పొత్తు పొడుస్తుందా.. 2014లో మాదిరిగానే మూడుపార్టీలు జతకడతాయా.. అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవలే ఢల్లీ వెళ్లి వచ్చారు. ఢల్లీలో అమిత్ షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు. అయితే చంద్రబాబు ఢల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢల్లీ వెళ్లారు. ప్రధాని మోదీతో పాటుగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. దీంతో ఏపీ పాలిటిక్స్ కాస్తా ఓవర్ టు ఢల్లీగా మారిపోయింది. అయితే ఇలాంటి సమయంలోనే పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. తమతో పొత్తుకు కమలనాథులు ఒప్పుకుంటారా? లేక తిరస్కరిస్తారా అన్న డోలాయమానంలో చంద్రబాబు కొట్టుమిట్టాడుతున్నాడు. అమిత్‌షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్ట్రాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు.

# పోరాడాల్సిందిపోయి వంగివంగి దండాలా

**మొదటిపేజీ తరువాయి**

చేయకపోతే ఓటు అడగను అన్నాడని..నిషేదం పక్కన పెడితే ..సర్కారే మద్యం అమ్ముతుం దన్నారు. జగన్ వాగ్దానాలు అన్ని మద్యం షాపుల్లో బ్రాండ్ పేర్లతో ఉన్నాయని పేర్కొన్నారు. కల్తీ మద్యం అమ్ముతూ జనాలను చంపుతున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన హక్కులు ఒక్కటి అమలు కాలేదని..రాష్ట్ర విభజన హామీలు, రాజధాని నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ చనిపోయాక జగన్ ఆక్రమాస్తుల కేసులో వైఎస్సార్ పేరు చేర్చడం కాంగ్రెస్ పార్టీ కావాలని చేసిన తప్పు కాదని షర్మిల స్పష్టం చేశారు. అది తెలియక చేసిన పొరపాటే కానీ.. తెలిసి చేసిన పొరపాటు కాదన్నారు. వైఎస్ఆర్ పేరు ఎఫ్ఐఆర్‌లో పెట్టిన విషయం తమకు తెలియదని సోనియా గాంధీ ఈ విషయం తనతో స్వయంగా చెప్పిందన్నారు. వైఎస్సార్ కుటుంబం అంటే గాంధీ కుటుంభానికి ఇప్పటికీ మమకారం ఉందని..వైఎస్సార్ అంటే సోనియాకి గౌరవం అని పేర్కొన్నారు. నా మనసు నమ్మింది కాబట్టే.. కాంగ్రెస్ లో చేరానని స్పష్టం చేశారు. రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి కాంగ్రెస్ ఏ మాత్రం మోసం చేయలేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ ఆశయాలు సాధన అంటే జలయజ్ఞం ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేయాలి కదా.. ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి కదా అన్నారు ఎందుకు జలయజ్ఞం ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. జగన్ అన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండగా అనిపించేలా చేశాడన్నారు. గిట్టుబాటు ధర లేదు, పంట నష్ట పరిహారం లేదు, సబ్సిడీ పథకాలు పూర్తిగా ఎత్తివేశారని వ్యాఖ్యానించారు. రైతులకు ప్రయోజనం పక్కన పెట్టి వాళ్ళ భూములే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత కూలి పనులకు పోతున్నారన్నారు.



# ఎన్నికలలోపే బకాయిలు చెల్లించాలి

అమరావతి: ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే తమకు బకాయిలు, మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీ జేఏసీ, అమరావతి నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల్లో మహిళల సంఖ్య 50 శాతం కంటే ఎక్కువగా ఉందని.. అందుకే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర , జిల్లాల మహిళా యూనిట్లను ఏర్పాటు చేసుకుందని తెలిపారు. ఉద్యోగ సంఘాల చరిత్రలోనే మహిళా విభాగాలు ఏర్పాటు కావడం ఇదే తొలిసారని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనంతగా వైసీపీ ప్రభుత్వానికి ఉద్యోగులు సహకరించారని చెప్పారు. కరోనా సమయంలోనూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఇంతగా వైసీపీ ప్రభుత్వానికి తాము సహకరిస్తే ప్రభుత్వం బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. గతంలో ఉద్యమం చేసి ఆర్థికేతర అంశాలను సాధించుకున్నామని తెలిపారు. కానీ ఇప్పటికీ ఆర్థిక పరమైన అంశాలు పరిష్కారం కాలేదన్నారు. మంత్రివర్గం ఉప సంఘం బకాయిలపై ప్రభుత్వాన్ని అడగకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం రూ.6700 కోట్ల మేర బకాయిలు పడిరదన్నారు. పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వలేదని అన్నారు. గతంలో ఎప్పుడూ ఏ ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు పెట్టలేదన్నారు. ఉద్యోగులుగా తాము బోనస్‌లు అడగటం లేదని.. తమకు రావాల్సిన బకాయిలను మాత్రమే అడుగుతున్నామని అన్నారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో చేరిన ఉద్యోగులకు ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు పడిరదని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. హెల్త్ స్కీమ్‌కే జబ్బు వచ్చిందని.. దానిని నయం చేస్తే ఉద్యోగులు వైద్యం చేయించుకుంటారని అన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స చేయడానికి నెట్వర్క్ ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం బకాయిలను నిర్లక్ష్యం చేసిందన్న ఆవేదన, అసంతృప్తి, బాధ ఉద్యోగుల్లో ఉందని బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్

### హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు

### నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం

### సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ

**సూర్యాపేట:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని.. ఆరు గ్యారంటీలను అకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుంచి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసీఆర్ చెప్పారన్నారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఇలాంటి
మోసపూరిత బడ్జెట్‌ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును భుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్‌లో తీసుకురాలేదన్నారు. రైతుబంధు రూ.15వేలు చేస్తామని, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల్లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారిపై ప్రేమతో పెట్టలేదని.. వారి పర్సులు కొట్టేయడం కోసమేనన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు నిజమయ్యాయన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఏ పథకమైన బ్జడెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగాబడ్జెట్ ఉందన్నారు. దళితులు, గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వారా పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహజ్యోతి పథకానికి కేటాయించిన బ్జడెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా.. మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్న జగదీశ్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ªరాష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీలో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారన్నారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీశ్ రెడ్డి.. నల్లగొండ సభ పెడితే ఎందుకు భయపడుతున్నారో.. భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాలేశ్వరానికి పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయితీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరికి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణకు తొందరపెట్టి తప్పించుకుని బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంను ఆశ్రయించామన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు

**మొదటిపేజీ తరువాయి**

సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయని, పార్టీ నేతలు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని తెలిపింది. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరూ ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించక మానరని, ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారని జనసేన తెలిపింది. ఈ సమయంలో పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండటం అవశ్యం అని సూచనలు చేసింది. జనహితానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జనసేన పార్టీ ప్రధమ ప్రాధాన్యం ఇస్తుందని, విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ



సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకెళ్తున్నామని జనసేన పేర్కొంది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దని, ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినవారు అవుతారని జనసేన హెచ్చరించింది. పొత్తులకు సంబంధించి అభిప్రాయాలు, సందేహాలు ఏమైనా ఉంటే జనసేన రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావొచ్చని, తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరుతాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా ఇప్పటికే కేంద్ర కార్యాలయానికి స్పష్టత ఇచ్చానన్నారు. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు ఖాయమైందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పవన్ ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. ఏపీలో ఎన్నికలకు మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉండటంతో పొత్తులు తెరపైకి వచ్చాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన పొత్తులో ముందుకెళ్తున్నాయి. ఇరు పార్టీలు సీట్ల సర్దుబాటుపై ఒక అవగాహనికి కూడా వచ్చాయి. ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, పవన్ సమావేశమై ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనే దానిపై క్లారిటీకి వచ్చారు. జనసేన 30 స్థానాల్లోపు అసెంబ్లీ సీట్లు, మూడు ఎంపీ సీట్లను తీసుకోనుందని వార్తలొచ్చాయి. త్వరలోనే టీడీపీ, జనసేన కలిసి అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తాయనే ప్రచారం కూడా జరిగింది. కానీ అనూహ్యంగా బీజేపీ కూడా పొత్తులోకి వచ్చేందుకు రెడీ అయింది. టీడీపీ అధినేత చంద్రబాబును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఢల్లీకి పిలిచి పొత్తులపై మాట్లాడారు. బీజేపీతో పొత్తుకు చంద్రబాబు కూడా సిద్దంగా ఉన్నారు. దీంతో బీజేపీతో పొత్తుతో పాటు సీట్లు సర్దుబాటుపై కూడా అమిత్ షా, జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చించినట్లు వార్తలొచ్చాయి. బీజేపీ 8 అసెంబ్లీ, మూడు ఎంపీ సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకారం తెలిపినట్లు వార్తలు బయటకొచ్చాయి. త్వరలోనే బీజేపీతో పొత్తుపై అధికారిక ప్రకటన వస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా ఢల్లీపర్యటనకు వెళ్లే అవకాశముంది. అమిత్ షా, నడ్డాతో పవన్ భేటీ కానున్నారు. ఈ క్రమంలో పొత్తులపై చర్చలు జరుగుతున్నట్లు పవన్ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

## భారీ బహిరంగ సభ లక్ష్యం

**బిఆర్ఎస్ సత్తా చాటేలా జనసమీకరణ**

**నల్లగొండ సభ కోసం భారీ కసరత్తు**

హైదరాబాద్ :
ఈ ఏడాదంతా ఇక ఎన్నికల కాలమే. అసెంబ్లీ ఎన్నికల్లో భంగపాటుతో బిఆర్ఎస్‌గా సభల ద్వారా సత్తా చాటాలని చూస్తోంది. కృష్ణా జలాలలపై తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో ఇప్పుడు నల్లగొండలో భారీ బహిరంగ సభకు సిద్దం అవుతోంది. ఈ క్రమంలో ఈ నెల 13న నల్లగొండ సభ ద్వారా కెసిఆర్ మరో మారు సత్తా చాటాలని చూస్తున్నారు. దీనికోసం భారీగా జనసమీకరణ చేయబోతున్నారు. భారత రాష్ట్రసమితి ఆవిర్భావం తర్వాత.. ఇప్పటి వరకు భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిలు, ఎమ్మెల్యేలతో కెసిఆర్ సమీక్షించి జనసమీకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటి నుంచే జన సమీకరణపై దృష్టి పెట్టారు. కేవలం రెండురోజుల సమయం ఉండడంతో నగర నేతలపై ప్రధానంగా బాధ్యతలను అప్పగించారు. ఈ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లలో ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 10వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు జనసమీకరణలో కీలక భూమిక పోషించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన.. సీనియర్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ఏడాది కావడంతో ఇక కెసిఆర్ ఏ కార్యక్రమాన్ని అయినా భారీగానే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్‌కు సవాల్ కానున్నాయి. ఇప్పుడు మళ్లీ జూలు విదిల్చినప్పటికీ ఆయనపై నమ్మకం కుదరడం లేదు. నాలుక మడతేయడం కేసీఆర్‌కు అలవాటే కనుక జాతీయ స్థాయిలో కూడా ఆయన ప్రకటనను ఇతర నాయకులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం అయ్యాక తీసుకుంటున్న చర్యల కారణంగా కాంగ్రెస్ పుంజుకుందన్న అభిప్రాయం వ్యాపించింది. మరోవైపు తెలంగాణలో ఎలాగైనా ఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్న పట్టుదలతో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఉన్నారు. ఉత్తరాదిన తిరుగులేని పరిస్థితి ఉన్నా.. దక్షిణాదిలో వారికి పట్టుచిక్కడం లేదు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో బీజేపీకి ఏ మాత్రం అవకాశం లేదు. ఇక మిగిలింది తెలంగాణనే కనుక ఈ రాష్ట్రంపై వారి దృష్టిపడిరది. పరిస్థితులు ప్రతికూలంగా మారితే కేసీఆర్ వెంటనే యూ టర్న్ తీసుకునేందుకు కూడా వెనకాడకపోవచ్చు.

## మాఘమాసం... మంచి తరుణం।

తిరుమల :
మాఘం...శుభ ముహూర్తాల మాసం. అందుకే అందరూ ఈ మాసం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు.వివాహం... ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముళ్లు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు. మాఘమాసం విశిష్టత: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రథమైనది.హిందువులకు కార్తీక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది.'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండు ముని మనస్వినిల మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.నదీ స్నానం అర్ఘ్యం:మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు 'దు:ఖ దారిద్య నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!' అని చేసిన తరువాత 'సవిత్రేప్రసవిత్రేచ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సహస్రదా!' అని చదవాలి. సూర్య భగవానునికి ఆర్ఘ్యమివ్వాలి. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను' మహామాఘం ' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమంటారు.

## నిరుద్యోగులకు భరోసా కల్పించిన బడ్జెట్

**టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు**

హైదరాబాద్ :
బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చుకుంటాం. వారికి ఆసరాగా ఉంటాం ఆదుకుంటాం. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుంది. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తాం. గ్రూప్ `1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నాం. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ గ్రూప్ `1 ఉద్యోగాలను ఇవ్వలేదని అన్నారు. శాసనసభలో ఓటాన్ అకౌంట్ బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891కోట్లతో బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు.

## నియోజకవర్గానికి రూ. 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు

**బడ్జెట్ లో రూ. 7,740 కోట్లు కేటాయింపు**

హైదరాబాద్ : ప్రతీ నియోజకవర్గానికి రూ. 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో ప్రకటించారు. గత సర్కార్ పేదలకు డబుల్ బెడ్ రూంలని మోసం చేసిందని.. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టామని తెలిపారు. ఇళ్లు లేనివారికి ఇండ్లు, స్థలం ఉంటే.. నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం చేస్తామని.. ఆ నిధులను కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఇవ్వబోతున్నామని చెప్పారు.

# రూ.2,75,891 కోట్లతో తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్

**రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం**
**రూ.29,669 కోట్ల మూలధన వ్యయం**
**ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు**
**వ్యవసాయానికి రూ.19.746 కోట్లు**
**ఐటీ శాఖకు రూ.774 కోట్లు**
**పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు**
**విద్యా రంగానికి రూ.21,389 కోట్లు**
**మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు**
**వైద్య రంగానికి రూ.11,500 కోట్లు**
**ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు**
**గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,**
**మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు**
**బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు**
**విద్యారంగానికి రూ.21389 కోట్లు**
**తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు**
**యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు**
**వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్**
**గృహ జ్యోతికి రూ.2418కోట్లు**
**విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు**
**త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ళ నియామకాలు**
**ఆరు గ్యారంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయింపు**
**త్వరలోనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ**

హైదరాబాద్,ఫిబ్రవరి10(నినాదం న్యూస్):

తెలంగాణలో 2024`25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామన్నారు. దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు భట్టి. కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెంచుకుటూ వాటిని తెలంగాణ ప్రజలకు భారంగా చేయడం మా విధానం కాదన్నారు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యం అన్నారు. దీనికి అనుగుణంగానే తమ ప్రభుత్వ విధానాలు ఉంటాయని బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశామన్నారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడిరచారు. రైతుల రుణమాఫీపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్ చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని.. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని.. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుబంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామన్నారు. అలాగే, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆధారంగా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయబోతు న్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని కౌలు రైతులకూ వర్తింప చేసేందుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. నాసిరకం విత్తనాలు అరికట్టేలా, నాణ్యమైన విత్తన ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. త్వరలోనే ఓ నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా అందించబోతున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నామని, ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని ట్రాన్స్ కో, డిస్కమ్ లకు రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలు ఇలావున్నాయి. 'ప్రజావాణి'లో రెండు నెలల్లో వచ్చిన



దరఖాస్తులు 43,054 కాగా, ఇళ్ల కోసం వచ్చినవి 14,951అని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన కోసం కలెక్టర్లు, శాఖాధిపతులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని, మహాలక్షి పథకం కోసం ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం అన్నారు. ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తాం అన్నారు. గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, త్వరలో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అన్నారు. వోస్ పర్యటన ద్వారా రాష్టాన్రికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి 2 లెదర్ పార్కులు, రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం అన్నారు. డ్రై పోర్టులను అందుబాటులోకి తెచ్చేందుకు బృహత్ ప్రణాళిక అమలు చేస్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృత్రిమ మేధ ఉపయోగిస్తాం. ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధికి నూతన పాలసీ తీసుకుని వస్తాం. రాష్ట్ర నలుమూలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్దం చేశామని అన్నారు. ఐటీ విస్తరణకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. దేశంలోనే అత్యంత పటిష్ఠమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఉండేలా రాష్టాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. బడ్జెట్ కేటాయింపులు ఇలా.. ఉన్నాయి. ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు,వ్యవసాయానికి రూ.19.746 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు, పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు,విద్యా రంగానికి రూ.21,389 కోట్లు,మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు,వైద్య రంగానికి రూ.11,500 కోట్లు,ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు,గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు,ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు,ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు,మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు,బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు,విద్యా రంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు,యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్ ` గృహ జ్యోతికి రూ.2418కోట్లు, విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు,నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును గద్దర్ అవార్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అందచేయనున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఇదే తాము ఇచ్చే నివేళి అన్నారు. గద్దర్ను గౌరవించడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజాకవులు, ప్రజా గాయకులను గౌరవించడమే అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు భట్టి. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరాటకంగా అందించ్ అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లు సంవత్సరాలుగా రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగం ఎక్కువైందజి. ఎంతో మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంసం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యచరణకు నిదర్శనం అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాట ఉత్పన్న కాకూడదన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతున్నామన్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంల హుక్కా బార్లను కూడా నిషేదించామన్నారు. ఎంతో కాలంగాణ పెండిరగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికి వంద ఎకరాల స్థలాన్ని కేటాయమైంది. న్యాయవ్యవస్థ పటిష్ఠతకు మేం తీసుకుంటున్న చర్యతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూసతుడటంతో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టడం అయిష్టంగా ఉందన్నారు. కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచి మా ప్రభుత్వానికి నిధులు ఎలా సమకూర్చుకువాలనే విషయంపై స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులు సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పూర్థి స్థాయి బడ్జెట్ లో వివిధ రంగావారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్టాన్రికి ఎంత మేరకు ఆ నిధుల్లో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు. అందువల్లే కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టినప్పుడే రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రవేశ పెడతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివద్ధి చేయడమే లక్ష్మని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించిన విధంగా ఆరు గ్యారంటీలను తూజా తప్పకుండా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీనులను అభివృద్ధి చేస్తామన్నారు.

# తీరుమారని బిఆర్ఎస్ నేతలు

**కృష్ణాజలాలపై అబద్దాలతో వంచన**

**గతమంతా బంగారు తెలంగాణతో మోసం**

**హైదరాబాద్ :** అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం ద్వారా బిఆర్ఎస్ తన అహంభావాన్ని మరోమారు చాటుకుంది. కృష్ణా జలాల విషయంలో ఆ పార్టీ చేసిన వాదన పసలేనిది. గత పదేళ్ల పాలనలో అబద్ధాలు, అర్ధఃసత్యాలతో ప్రజలను మోసం చేశారు. తెలంగాణను దివాళా తీయించారు. ఓ నలుగురి కోసం మొత్తం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారు. అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారు. మేడిపండు చందంగా అభివృద్ది డొల్ల అని తేలింది. అయినా బింకం చావలేదు. అహం వీడలేదు. అసెంబ్లీలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలన్న వాదాన్ని పాటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తెలంగాణ ప్రత్యేక రాష్టాన్రగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోసపోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటు లో లేకుండా చేశారు. నాటి సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదని శిలాశాసనం రాసారు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూసారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో నాటి తెలంగాణ ప్రభుత్వం నడిచింది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదర గొట్టారు. ప్రధానంగా ధరణిపై వచ్చిన ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఎదురుదాడికి దిగారు. తప్పులు జరిగితే..ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురు దాడి చేసారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు చెబితే ఒప్పుకోవడం కూడా చేతకావడం లేదు. సరిదిద్దుకుం టామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజాపాలన గత వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. గతంలో ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోలేదు. ఎపిలోనూ గత ఐదేళ్లుగా జగన్ పాలన కూడా అలాగే సాగింది. ఒక్క అవకాశం అంటూ గద్దె నెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా.. అడ్డుకున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవివిప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన బాధ్యతను ఇప్పుడు షర్మిల చేపట్టారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది.

## అందమైన హారంలా మూసీ

**అభివృద్ధికి వేయికోట్లు ప్రతిపాదనలు**

హైదరాబాద్ : ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ఎ, `లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్ హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడుతుందనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు.

## బడ్జెట్‌ను ఆమోదించిన కేబినేట్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, మూడు నెలల కోసం రూపొందించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించి దాన్ని ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు ఉభయ సభల్లో ప్రవేశ దీనిని పెట్టారు. శాసన సభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రధానంగా దృష్టి పెట్టి కేటాయింపులు జరిపారు. అయితే ఇది తాత్కాలిక బడ్జెట్ అని ఇందులో పూర్తి స్థాయి కేటాయింపులు ఉండబోవని భట్టి అన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ జూన్ లో ప్రవేశ పెట్టనున్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క... బడ్జెట్లో అన్ని అంశాలు ఉంటాయన్నారు.

# ధరణి కొందరికి భరణం.. మరికొందరికి ఆభరణం

**ధరణి ప ఓర్టల్ అధ్యయనం కోసం కమిటీ వేశాం**

**బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విమర్శలు**

హైదరాబాద్ :
గత ప్రభుత్వం తీసుకువచ్చిన 'ధరణి'పై బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. ధరణి కొందరికి భరణం.. మరికొందరికి ఆభరణం.. చాలా మందికి భారమన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడిరచారు. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు సత్వర చర్యలు చేపడతామని.. ధరణి పోర్టల్ సమస్యల అధ్యయనానికి కమిటీ వేశామని గుర్తుచేశారు. హైదరాబాద్ కేంద్రంగా రాష్టాన్ని మూడు జోన్లుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఓఆర్ఆర్ లోపల అర్బన్ జోన్‌గా, ఓఆర్ఆర్ ` ఆర్ఆర్ఆర్ మధ్య పెరి అర్బన్ జోన్, ఆర్ఆర్ఆర్ అవతలి ప్రాంతాన్ని గ్రామీణ జోన్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. మిషన్ భగీరథ కోసం రూ.35,752 కోట్లు ఖర్చు చేసినట్లు గత ప్రభుత్వం చెప్పిందని.. వేల కోట్లు ఖర్చు చేసినా నేటికీ సురక్షిత నీరు లేని గ్రామాలెన్నో ఉన్నాయన్నారు. ఈ పథకం లోపాల దిద్దుబాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. 'గ్రామీణాభివృద్ధిలో పదేళ్లలో చోటుచేసుకున్న తప్పులను సరిదిద్దుతాం. స్థానిక సంస్థలకు హక్కులను తిరిగి అందిస్తాం. త్వరలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై కార్యాచరణ ప్రకటిస్తాం. గత ప్రభుత్వ 'రైతుబంధు'తో అనర్హులే ఎక్కువగా లాభం పొందారు. వీటి నిబంధనలను పునఃసమీక్ష చేస్తాం. అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రతి మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు.'నీటి పారుదల రంగంలో తప్పిదాలు ప్రగతికి అవరోధాలుగా మారాయి. నిపుణుల సలహాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంట్రాక్టుల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం.. శాపంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణకు కార్యాచరణ ప్రకటించాం అని భట్టి అన్నారు.

# సంపాదకీయం

## పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి !

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఎ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఎలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసిన్లటైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పుడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మోదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచి పోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదలయ్యిందని చెప్పకనే చెప్పారు.

## మారుతున్న రాజకీయ సమీకరణాలు

- పట్నం దంపతుల రాకతో పెరగనున్న బలం
- వికారాబాద్ జిల్లాలో ఏకపక్షం కానున్న రాజకీయం



హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్‌ఎస్ నేత, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... ఈాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితోపాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా.... సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక...కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్‌ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అర|ల్గ|÷÷జీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్‌ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డి మాత్రం బీఆర్‌ఎస్‌లోనే ఉండనున్నారు. వారు కనీసం తనకు మాట మాత్రం కూడా చెప్పలేదన్నారు. శాసనసభ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరదామమని వారు ప్రపోజల్ పెట్టినా....తానే వారించానన్నారు. ఇప్పుడు వారు ఇష్టపూర్వకంగానే కాంగ్రెస్‌లో చేరారని నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టం వారిదన్న నరేందర్‌రెడ్డి......తాను మాత్రం బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. ఈయన గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.

## కొత్త ఢిల్లీ నగరం అధికారికంగా ప్రారంభించబడిన దినం

అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఏలుబడులలో మహోన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 10న ప్రారంభించారు. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే... ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా - యమునా మైదానానికి... ఆరావళీ - వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి. మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320-540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ



శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు. 1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హోదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు. ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు. షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి. కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %ు%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు. ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై 1931 నాటికి పూర్తయింది. 10 ఫిబ్రవరి 1931 నుండి వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ వేడుకలలో ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వ బడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ - 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( డయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా-,-ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494


## ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాస్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అధ్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అధ్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## పరమ పవిత్రం... మాఘమాసం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్సరం లోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టంలకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధిపత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగ గలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆది వారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణాధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో "స్నానానికి" అంత ప్రాముఖ్యత ఉంది. మరమేశ్వరుడు లింగరూపంలో ఆవిర్భవించింది ఈ మాసంలోనే. శుక్ల పక్ష చవితి" దీనిని "తిల చతుర్థి"అంటారు. దీన్నే "కుంద చతుర్థి" అని కూడా అంటారు. "మాఘంలోనే వసంత పంచమి నాడు జ్ఞాన స్వరూపిణి సరస్వతీ దేవి జన్మించింది. ఆరోగ్యం ప్రసాదించమని కొలిచే కాల చక్రాత్మగా పిలువబడే ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని జయంతి "రథ సప్తమి"గా పిలువబడే మాఘ శుక్ల సప్తమి. సూర్యుడు తనను పూజించిన సత్రాజిత్తుకి ఈ రోజునే "శమంతకమణి" హనుమంతునికి ప్రసాదించాడు. వ్యాకరణ శాస్త్రాన్ని యజమానికి యజుర్వేదాన్ని బోధించాడు. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. శుక్లపక్షంలో రోహిణి నక్షత్రం ఉన్న అష్టమి (భీష్మాష్టమి తిథినాడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తూ ఉండగా అభిజిత్ లగ్నంలో భీష్మ పితామహుడు ప్రాణ త్యాగం చేశాడు. మాఘ పూర్ణిమను 'మహా మాఘం' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. మహా మాఘి ఇది విశేష పర్వదినం. కృష్ణ పాద్యమి సౌభాగ్య ప్రాప్తి వ్రతం చేస్తారు. కృష్ణ సప్తమి నాడు సర్వాప్తి సప్తమి వ్రతం, సూర్య వ్రతాలు ఆచరిస్తారు. అష్టమినాడు మంగళా వ్రతం చేస్తారు. కృష్ణ ఏకాదశిని విజయ ఏకాదశి అని, రామసేతు నిర్మాణం పూర్తి అయిన రోజుని చెబుతారు. ద్వాదశినాడు తిల ద్వాదశీ వ్రతం జరుపుతారు. త్రయోదశిని ద్వాపర యుగాదిగా పేర్కొంటారు. చతుర్దశి మహాశివ రాత్రి పర్వదినం వ్రతం జరుపుతారు. చివరిద్కెన కృష్ణ అమావాస్యనాడు పితృశ్రాద్ధం చెయ్యడం అధిక ఫలప్రదనని విశ్వాసం. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరుతాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక



చేయాలి. మాఘ మాసంలో ఉ షఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలనులలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది. "గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు". గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవకయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్నానానంతరం శివాలయా లకు వెళ్ళి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# 14న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

● సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** ఫిబ్రవరి 14 న దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆస్బెస్టాస్ గాంధీనగర్ కార్యాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల గత సంవత్సరం క్వింటాల్ బియ్యం ధర 3500 గా ఉన్న క్వింటాల్ బియ్యం నేడు 5500 చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి ప్రధాన కారణం మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రైతు చట్టాల వల్లనేనని పేర్కొన్నారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం మోడీ అవలంబిస్తున్న వ్యాపారస్తుల పక్షపాత కారణమని అన్నారు. అన్ని వస్తువులను పండించే రైతులకు మాత్రం ఎలాంటి లాభపడట్లేదని అలాంటి చట్టాలను అడ్డుకొని కనీస మద్దతు ధర కల్పించుకోడానికి సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. గతంలో కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే నష్టపరిహారం ఉండేదని మోడీ తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాల వల్ల అధికారి వచ్చి కార్మికుడు నిజంగానే ప్రమాదవశాత్తు మరణించాడా లేదా అని ధృవీకరించాకే నష్ట పరిహారం ఇవ్వాలని నిర్ణయించడం ఇంతవరకు సమంజసం అనీ ప్రశ్నించారు. కార్మికులకు ఉన్న జీత భత్యాలు పొడగించుకోడానికి యాజమాన్యం తో బేరసారాలు అడిగే హక్కు కుడా తీసివేసిందని ఈ మోడీ ప్రభుత్వం అనాలోచిత విధానాలకు నిదర్శనం అన్నారు. కార్మికుల హక్కులను సహితం కాల రాసిందని ఇలాంటి నల్ల చట్టాలను నిరసిస్తూ రైతులు, కార్మికులు జరుపతలపెట్టిన సమ్మెను అన్ని వర్గాల వారు మద్దత్తు తెలిపి జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చెయ్యడానికి అన్ని కార్మిక సంఘాలు పానిచేస్తున్నాయని కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న కుత్బుల్లాపూర్ లో కూడా సమ్మెను ఘనంగా నిర్వహిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగప్ప, శాఖ అధ్యక్షుడు బాలాజీ, నాయకులు మోహన్ రావు,సలీం,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం "జే" బ్లాక్ లో సిసి రోడ్లు పనుల ను డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదేశాల మేరకు సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారుకు అధికారుల సూచించారు. ఈ కార్యక్రమంలో నవాబు, మురళీకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, నగేష్, సురేష్ రెడ్డి, నరేందర్, మహేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మేయర్ జన్మదిన వేడుకలు

● స్వామివారిని దర్శించుకున్న మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ఆమె జన్మదిన వేడుకలను శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరుపుకున్నారు. మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 100 కిలోల గంజాయిని పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం):** భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీలు నిర్వహి స్తున్న కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు TS09EH0459 అను నంబరు గల కారులో తరలిస్తున్న ఒక క్వింటాల్ గంజాయి (49)ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది. కొత్తగూడెం వన్ టౌన్ సిఐ ఎం కరుణాకర్ ఆదేశాల మేరకు బస్టాండ్ సెంటర్లో ఎస్సై విజయ ఆధ్వర్యంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సూపర్ బజార్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా వెళ్తున్న కారుని ఎస్సై విజయ ఆపి తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న కార్లోని ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించగా సంభంధం లేని సమాధానాలు చెప్తూ ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసులు కారును తనిఖీలు చేయగా ఒక క్వింటాల్ బరువు గల 49 నిషేధిత గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న కర్ణాటక కు చెందిన పవన్ చౌహాన్, నెహ్రూ రాథోడ్ హైదరాబాద్ నారాయణఖేడ్ కి చెందిన శ్రీకాంత్ మెగావత్ లను అదుపులోకి తీసుకొని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్లో ఉన్న గంజాయి విలువ దాదాపు 25 లక్షలు ఉంటుందని సిఐ కరుణాకర్ తెలిపారు. కార్లో అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





● పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి
● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** పారిశుద్ధ్య వారోత్సవాలలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉద్బోధించారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం కలెక్టర్ రుద్రారం గణేష్ టెంపుల్ సమీపం గల గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రకృతి వనంలో మొక్కలు నాటి నీళ్ళు పోసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య వారోత్సవాలను వారం రోజులపాటు చేసుకుంటున్నామన్నారు. ఈ వారంలోపు గ్రామస్తులందరూ కలిసి గ్రామంలో గల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మురుగు కాలువలు,రోడ్లు శుభ్రం చేసుకోవడం, త్రాగునీటి పైపుల మరమ్మత్తులు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవడం, మొక్కలకు నీటి సంరక్షణ ఏర్పాటు చేసుకోవడం, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను పెట్టడం, తదితర పనులు చేసుకోవాలని సూచించారు. పచ్చని పారిశుద్ధ్య గ్రామాలుగా రూపొందించాలన్నారు. ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామం పచ్చదనం పరిశుభ్రంగా ఉండాలన్నారు. గ్రామ పరిధిలో గల రెస్టారెంట్లు,దాబాలు అక్కడే ఒక కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, రెండు వారాలలోగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు బట్ట బ్యాగులను తయారు చేయాలని, దాంతో ఆదాయం వస్తుందన్నారు. దాంతో కొంతవరకు ప్లాస్టిక్ నిర్మూలించిన వాళ్ళు అవుతారని అన్నారు. ఎవరు కూడా ప్లాస్టిక్ వాడరాదని, పేపర్, కాటన్ బ్యాగులు వాడాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళ లు పేపర్, కాటన్ బ్యాగులు తయారుచేసి దేవాలయానికి సరఫరా చేయాలని సూచించారు. తయారీ పనిని వెంటనే ప్రారంభించాలని మహిళలను ప్రోత్సహించారు.అంతకుముందు కలెక్టర్ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో కలెక్టర్కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వచనంతో ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో, ఎంపీడీవో, డి ఎల్ పి ఓ, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, స్వయం సహాయక సంఘాల మహిళలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవానికి కార్పొరేటర్, సీఐకి ఆహ్వానం





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ ప్రథమ వార్షిక ఉత్సవాలు ఫిబ్రవరి 14న ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారి వేడుకలకు హాజరుకావాలని కార్పొరేటర్ రావుల శేషగిరి కి కాలనీ అధ్యక్షుడు వి నారాయణ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, నాగేష్, తారా సింగ్, ప్రభాస్ కుమార్, చిన్న మురళి, జోగారావు, శంకర్, గోవింద్, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట సిఐ క్రాంతికుమార్‌కు..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహాదేవపురం శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయం వార్షిక ఉత్సవాలు, రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవాలయము వార్షిక ఉత్సవాలు ఆహ్వానం పత్రికను జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ కు కార్పొరేటర్ రావుల శేషగిరి, స్థానిక నాయకులు పాదయాత్ర కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# అంగన్వాడీ చిన్నారుల మధ్య మేయర్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిజాంపేట్ అంగన్వాడి స్కూల్ లో చిన్నారుల మధ్య డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కార్పొరేటర్ సురేష్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరి, బొర్రా చందు, ఆవుల జగన్ యాదవ్ , కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి లు కేక్ కట్ చేసి మేయర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజా నాయకులు పిల్లలకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు.



# పిఆర్టీయూ కృషితోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

● పీఆర్టీయూ మండల అధ్యక్షులు చంద్రమౌళి



**మునిపల్లి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** పిఆర్టీయూ కృషితోనే ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని పిఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులుచంద్రమౌళి, సంగమేశ్వర్ అన్నారు. పిఆర్టీయూ మునిపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన ఎంఆర్సి వద్ద పిఆర్ టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. అనంతరం సంఘానికి విశేష సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులయిన సంగమేశ్వర్, సుజాఉద్దీన్‌లను మండలశాఖ పక్షాన సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నమంటే సుదీర్ఘ కాలం పాటు పిఆర్టియు అవిశ్రాంతంగా చేసిన పోరాటాల ఫలితమే అన్నారు. 1971 లో కీర్తి శేషులు సామల యాదగిరి పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ అనే సంఘాన్ని ప్రారంభించడానికి పూర్వము పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులు పూర్తి గా వివక్ష కి గురి అయ్యేవారని,ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఇద్దరు చేసే పని ఒక్కటే అయినప్పటికీ జీత భత్యాలు, సౌకర్యాల విషయంలో పోలిస్తే పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకి ,ప్రభుత్వ ఉపాధ్యాయులకి ఎంతో వ్యత్యాసం ఉండేదన్నారు. పెన్షన్ , లీవ్స్, మెడికల్ రియింబర్స్ మెంట్, పండుగ అప్పు, ఎడ్యుకేషన్ లోన్, మెటర్నిటీ లీవ్ ,దహన సంస్కార ఖర్చులు ఇలా ప్రతీ చోట వివక్ష కి గురయ్యేవారని గుర్తు చేశారు. అలాంటి వివక్ష నుండి ఇప్పుడు మనం ఇన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నాం అంటే దానికి ప్రధాన కారణం పి.ఆర్.టి.యు. పోరాటపటిమనే అన్నారు. పి.ఆర్.టి.యు.కి ప్రధాన బలం సభ్యత్వాల సంఖ్యనే, యాచించే స్థాయి నుండి ప్రభుత్వాలని శాసించే స్థాయి కి సంఘం చేరుకోవడానికి ప్రధాన కారణం మెజారిటీ సంఖ్యలో ఉన్న సంఘ సభ్యులే కారణమన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 76 వేలకు పైగా సభ్యత్వాలు కలిగి ఉండి,ఉన్న సంఘపక్షాన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించి ఎన్నో జి.ఓ లు పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల దోసిట్లో పోసి ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా రూపు దాల్చిన సంఘం పి.ఆర్.టి.యు అన్నారు. 010 ద్వారా ఫస్ట్ తారీఖున జీతాలు బ్యాంక్ ఖాతా లో జమ కావడం వెనక పి.ఆర్.టి.యు మడమ తిప్పని పోరాట స్ఫూర్తి ఉందని, ఇంక్రిమెంట్లు, జీతభత్యాలు, లోన్లు, ఫిట్మెంట్లు, బెనిఫిట్ లు అన్ని మంజూరు చేసే అధికారం జిల్లా కేంద్రం నుండి ఎం.ఈ .ఓ లకి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకి కట్టబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రయ్య,జిల్లా నాయకులు రమేష్, సుజాఉద్దీన్, రాజేశ్వర్, సిద్దేశ్వర్,కిష్టయ్య, పండురంగారెడ్డి,సత్యనారాయణ, రమణ,ప్రవీణ్ కుమార్, రాజు,శ్రీనివాసరావు, హేమసుందర్, ఉపాధ్యాయులు సతీశ్వర్ రావు, పద్మ, శరణమ్మ, పూర్ణిమ, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం





**సదాశివపేట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** సదాశివపేట మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం నెగ్గింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానంపై ప్రిసైడింగ్ అధికారి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 22 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు. 18 మంది హాజరైతే కోరం ఉన్నట్లు లెక్క, సమావేశానికి 22 మంది హాజరు కావడంతో మున్సిపాలిటీలో కోరం ఉండడంతో ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో రవీందర్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. హాజరైన 22 మంది అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు ఎత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, సిడిఎం కు నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ సరస్వతి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐ బాలస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్‌లో బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు ,పరంజ్యోతి పాల్గొనలేదు.



# ఉత్సాహంగా స్వయం పాలన దినోత్సవం

## ఉపాధ్యాయులైన విద్యార్థులు

**మునిపల్లి ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):** మునిపల్లి మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థుల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు ఒకరోజు పాటలు బోధించారు. తామే ఉపాధ్యాయుల మన్న భావనతో తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. ఉపాధ్యాయులైన వారిలో డీఈవోగా నీరజ్ , ఎంఈఓ గా అభిలాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శరత్ కుమార్, ఉపాధ్యాయులుగా జయశ్రీ,అర్చన, గీతాంజలి, అర్చన, అక్షిత,శ్రావణి,సందీప్, మానస, అరుణ్ కుమార్, రిషి తమ విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, రమేష్, సుజాత, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాలపై అడ్డగోలు తగాదాలు

- హద్దులు మీరుతున్న ఆక్రమణదారుల గొడవలు
- పరిష్కారం చూపే వారెవరు.?

**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి ప్రధాన రహదారుల వెంట ఉన్న లక్షల విలువచేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన అక్రమనదారుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మా స్థలాలు ఇంతవరకు అంటే.. మా స్థలం ఇంతవరకు ఉందంటూ పెట్టుకుంటున్న గొడవలు హద్దులు మీరుతున్నాయి.

**అధికారులు మీకు పట్టదా...?**

స్థలాలు ఆక్రమించిన ఆక్రమణదారులు ఆగడాలు ప్రతిరోజు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. గొడవలు పెద్దగా మారి పరిస్థితి చేయి దాటిన తర్వాత ఎంట్రీ ఇస్తారా అని భావిస్తున్నారు. నిత్యం ఏదో ఒక ప్రదేశంలో ఒకరికి మించి మరొకరు గొడవలతో గగ్గోలు పెడుతున్నారు.





**స్థలాలు కష్టార్థం అయినట్టు**

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన సంగతి మరిచిపోయి తాము కష్టపడి సంపాదించుకున్న ఆస్తులుగా భావిస్తున్నారు. నచ్చిన విధంగా కట్టడాలు జరిపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కట్టడాల పరిస్థితిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉన్నట్లు చర్చలు జరగడం విశేషం.

## తాగునీటి నివారణకు ఎమ్మెల్యే అభయహస్తం

- ఇచ్చిన హామీ అమలు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- కారేపల్లి పీహెచ్సీలో బోరు ఏర్పాటు



**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి పీహెచ్సీలో నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ గత నెలలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వైద్యులు సురేష్ కుమార్, శ్రేష్ట లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను విన్నవించారు. సమస్య పరిష్కారంపై మండలాధికారులను ఎమ్మెల్యే అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) దగ్గరుండి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బోరును వేయించారు..

## కారేపల్లిలో దివ్యాంగుల ఆందోళన



**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి బస్టాండ్ సెంటర్లో దివ్యాంగులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ కోసం ముందస్తు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు వెబ్సైట్ ఓపెన్ అవుతుందని తెలియడంతో ఉదయాన్నే మీసేవా కేంద్రాలకు తరలివచ్చారు. కొద్ది నిమిషాల్లోనే స్లాట్ బుకింగ్ క్లోజ్ అయ్యింది. దీంతో దివ్యాంగులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ఆన్ లైన్ స్లాట్ ఓపెన్ చేయడంతో పాటు సదరం క్యాంపు కారేపల్లిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు మద్దతుగా సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కె.నరేంద్ర, వై పకాష్, మద్దతు తెలిపారు.

## వీడలేక... వీడ్కోలు



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** వీడలేక..వీడ్కోలంటూ..సాహితీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.వేడుకలకు కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తుకు విద్యతోపాటు క్రమశిక్షణ వారి ఉన్నతికి అత్యంత అవసరమన్నారు.ఏ స్థాయికి ఎదిగిన తల్లిదండ్రుల రుణాన్ని మర్చిపోకూడదని సూచించారు.మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.సాహితీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు,విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ తుమ్మలపల్లి ప్రసాద్,మార్గదర్శిని హై స్కూల్ ప్రిన్సిపల్ అర్వపల్లి రాధాకృష్ణ,అధ్యాపక అధ్యాపకేతర పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్ర కమల



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 నినాదం న్యూస్:** పినపాక నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు పట్ల మర్కోడు ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్ర కమల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల అభివృద్ధికి అహర్నిశలుగా కృషి చేస్తున్నారని వారన్నారు పినపాక నియోజకవర్గం లో సిసి రోడ్ల నిర్మాణానికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి కొరకు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కిన యువతి

- వర్క్ ఫ్రం హోమ్ పేరిట సైబర్ మోసం..
- యువతి ఖాతా నుంచి రూ.91 వేలు మాయం..
- అనుమానంతో 1930 నెంబర్కు ఫిర్యాదు..



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** ఈ కాలంలో ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ లేక తప్పదు..అవి వచ్చాక..అన్ని రంగాల్లో వీటి సేవలను వినియోగించుకుంటున్నారు.అయితే ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసాలు కూడా విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ఎంతోమంది యువతీ, యువకుల్ని మోసం చేస్తున్నారు.ఇప్పుడు తాజాగా ఓ యువతి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కింది.వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని నిజాంపేట గ్రామానికి చెందిన ఓ యువతిని మోసం చేసి రూ.91వేలను సైబర్ నేరగాళ్లు కాజేశారు.ఈ నెల 2న ఇన్ స్టాకు వర్క్ ఫ్రం హోం పేరిట సైబర్ నేరగాళ్లు లింక్ పంపారు.వాట్సాప్ ద్వారా లింక్ను యువతి షేర్ చేసింది.టాస్క్ ల పూర్తి పేరుతో యువతి ఖాతా నుంచి రూ.91 వేలను కేటుగాళ్లు మాయం చేశారు.అదనంగా మరో రూ.80 వేల పన్ను చెల్లించాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు.మోసపోయానని గుర్తించి 1930 నెంబర్ కు యువతి ఫిర్యాదు చేసింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా ఎస్పీని కలిసిన జీఎం



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజును శుక్రవారం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా జియం ఇల్లందు ఏరియాలోని గనుల వివరాలు,రోజువారీ బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలిపారు.అదేవిధంగా ఈ నెల 15 న ప్రాజెక్ట్ ఆఫీస్,కోయగూడెం వద్ద వార్షిక ఉత్పత్తి 2.0 మిలియన్ టన్నుల నుండి 3.0 మిలియన్ టన్నులకు పెంచినందున పర్యావరణ,అడవి,వాతావరణ మార్పు మంత్రి శాఖ(ఈసి) నుండి అనుమతి కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం మల్లారపుమల్లయ్య,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి,కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ కిశోర్,సెక్యూరిటీ గార్డ్ రతన్ కుమార్ పాల్గొన్నారు.

## విప్లవకారులందరూ ఏకమవ్వాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 నినాదం న్యూస్:** భారతదేశంలో ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విప్లవ ఉద్యమకారులందరూ ఐక్యమవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని సంది బంధం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాసు లైన్ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో విప్లవ పార్టీ మహాసభల పోస్టర్లను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తూ అప్రాజస్వామికంగా వ్యవహరిస్తుందని ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ పాసి జనాన్ని ముందుకు తీసుకొస్తుందని వీటికి వ్యతిరేకంగా భారత విప్లవకారులు పోరాడాలని అన్నారు గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా సిపిఐ ఎంఎల్ ఆర్ఐపిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరపనున్నామని వారు పేర్కొన్నారు పార్టీ కార్యకర్తలు రెండు నెలలపాటు ప్రచారం నిర్మాణం ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకార్లు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించడం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటామని అందుకోసమే మార్చి 3, 4, 5 తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకొని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు మాచర్ల సత్యం, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, అనంతోగు మాజీ సర్పంచ్ ఈసం చంద్రయ్య, ఆర్గనైజర్ బొర్ర వెంకన్న, పార్టీ డివిజన్ నాయకులు పాయం వెంకన్న, గొగ్గెల వెంకటేశ్వర్లు, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ఈసం, సమ్మయ్య, పూనెం మంగయ్య, భరత్, సారయ్య, కృష్ణకుమారి, శోభన్ బాబు, బొమ్మల లక్ష్మయ్య, చిన్న గౌరయ్య, శ్రీను, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి దేవస్థానం చైర్మన్గా చీకటి నరసింహారావు



**పెనుబల్లి, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు ఎన్నికయ్యారు. శుక్రవారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలాద్రీశ్వర ఆలయ కమిటీ నూతన చైర్మన్గా చీకటి చిన్న నరసింహారావు పేరు ప్రతిపాదించి ఆమోదించిన అనంతరం చీకటి చిన్న నరసింహారావు ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీలాద్రీశ్వరాలయ చైర్మన్ గా ఆయనను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నూతన చైర్మన్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, సూర్యదేవర రవికుమార్, షేక్ కరిముల్లా, ఈడ కమలాకర్, వంగ నిరంజన్, మెట్టపల్లి కిరణ్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, మామిళ్ళ సత్యనారాయణ, పిల్లి నవజీన్, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష




**పెనుబల్లి, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రీశ్వర దేవస్థానములో ఈవో రమణ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. మట్ట దయానంద్ ను ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికి పరమశివుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలాద్రి లో జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళ ఉత్సవాల సందర్భంగా దర్శనార్థం వచ్చే వేలాది భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహా శివరాత్రి రోజున అన్ని రకాలుగా సహకరిస్తుందని చరవాణి ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా మహిళా భక్తులకు స్నానాల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, త్రాగునీరు, సౌకర్యం, కరెంటు, ఏర్పాట్లపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. పరమశివుని దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రత్యేక దృష్ట్యా పోలీసు భద్రత, పటిష్ట నిఘా వ్యవస్థతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు మట్టా దయానంద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కుల మోహన్రావు, ఏసీపీ రామానుజం, ఈవో రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, సూర్యదేవర రవికుమార్, చీకటి చిన్న నరసింహారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, షేక్ కరీముల్లా, పంది వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, మేకతోటి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోవత్ రాధాకృష్ణ, వంగ నిరంజన్ గౌడ్, పిల్లి నవజీవన్, వంగ దామోదర్ రావు, గోదా చెన్నారావు, మల్లెల రాజా, పసుమర్తి విశ్వనాధ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఛలో నల్గొండ సభను విజయవంతం చేయండి




**పెనుబల్లి ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** పెనుబల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సండ్ర మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ కృష్ణానది పరివాహక ప్రాంతానికి జరుగుతున్న నష్టం పై ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలన్నారు. చలో నల్గొండ పోస్టర్ ను ఆవిష్కరించినారు. కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పెనుబల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కినేని అలేఖ్య వినీల్ , చెక్కిలాల మోహన్ రావు, కంగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, లక్కినేని వినీల్, మందడపు అశోక్ కుమార్, కనగాల సురేష్ బాబు, గౌస్,తావు నాయక్,భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహా సభలను విజయవంతం చేయండి



**పాలేరు, జనవరి 09(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో టి పి టి ఎఫ్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11,12 వ తేదీలలో ఖమ్మం పట్టణంలోని నయాబజార్ స్కూల్ గ్రౌండ్లో రాష్ట్ర ద్వితీయ విద్యా,వైజ్ఞానిక మహాసభలు జరగనున్నట్లు ఆయన తెలిపారు.మహాసభకు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారన్నారు.అసమాన సమాజంలో సమానత్వ విద్య-సాధ్యాసాధ్యాలు,పాసిజం బుద్ధిజీవుల పాత్ర,ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం లాంటి పలు అంశాలపై వక్తలు ప్రసంగిస్తారని ఆయన అన్నారు.యూనియన్ లకు అతీతంగా ప్రతి ఒక్కరూ మహాసభ లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి వెంగళరావు పి టి ఎఫ్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్, ఎం రవి కిషోర్ టి పి టి ఎఫ్ మండల జరల్ సెక్రటరీ, ఎం హనుమంతరావు డిస్టిక్ కౌన్సిలర్, టి గోవిందా రావు, టి పి టి ఎఫ్ మండల ప్రెసిడెంట్,బి రామారావు మండల వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 9 (నినాదం న్యూస్):** మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ, జాతరను పరిశుభ్రంగా స్వచ్ఛంగా జరుపు కోవాలని, కోరుతూ శుక్రవారం అసెంబ్లీ కమిటి హాలులో సీఎం రేవెంత్ రెడ్డితో కలిసి అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ళపూసపల్లిలో వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీ

### పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య.




**కేసముద్రం ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల పరిధిలోని తాళ్ళపూసపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు సాంఘిక దురాచ్ఛారాలు మద్యం,మత్తు పదార్థాలు,గుట్కా,మొదలైన వాటికి దూరంగా ఉండాలని కల్లు మానాలని కళ్ళు తెరవాలి అని , యువత మద్యం మత్తులో జీవితం నాశనం చేసుకోవద్దని స్పెషల్ ఆఫీసర్ కనకయ్య గ్రామస్తులను,యువతను ఉద్దేశించి మాట్లాడారు, మరియు విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో హైస్కూల్ స్టాఫ్, గ్రామ పంచాయతీ స్టాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో అనధికార కట్టడాల తొలగింపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 09 (నినాదం న్యూస్)** జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ ఉర్సు కరిమాబాద్ ప్రాంతం లో అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని, అనధికారికంగా నిర్మించిన పెంట్ హౌస్ కట్టడా లను, బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులచే శుక్రవారం తొలగించడం జరిగినది.టీఎస్బిపాస్ లో అనుమతి పొంది నిర్మాణాలను ఎలాంటి డివియేషన్ లేకుండా మంజూరైన ప్లాన్ ప్రకారం నిర్మించుకోవాలని, అనుమతి లేకుండా అనధికారి కంగా కట్టడాలు, స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చడంతో పాటు మునిసిపల్ ఆక్ట్ ననుసరించి కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగు తుందని, సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. బల్దియా ఏసీపి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగినది. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక, పోలీసుఅధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బందిపాల్గొన్నారు.

## 'మహాలక్ష్మి' సర్వేలో పాల్గొన్న తహసీల్దార్



**కేసముద్రం ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలోని 500 రూపాయలకు గ్యాస్ పథకం కొరకు కేసముద్రం టౌన్‌లో సర్వే ను వేగవంతం చేశారు. ఈసర్వేలో ప్రత్యేక అధికారి, ఎం ఆర్ ఓ దామోదర్, ఎండీవో, కార్యదర్శి, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

### సీఎంతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 09 (నినాదం న్యూస్):** హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈ నెల 18న మధ్యాహ్నం 2గం.లకు ఎల్బీ స్టేడియంలో సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ తో కలిసి శుక్రవారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.



## బాధిత కుటుంబానికి బుర్ర దేవేందర్ గౌడ్ పరామర్శ



**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** :నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామం వాస్తవ్యులు బందెల రామస్వామి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడి కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మృతుడి పార్థివదేహా నికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా" కుడ్ల మనహర్రావ్ మండల ఉపాధ్యక్షుడు బొట్ల రవి ముస్థాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల దామోదర్ మాజీ ఉప సర్పంచ్ బందెల సారయ్య వార్డు మెంబరు బందెల స్వామి సీనియర్ నాయకులు యమ్ డి రంజాన్ యస్ సి సెల్ అధ్యక్షులు బొట్ల అనిల్, సురేందర్, సంఘాల విజేందర్, అరవింద్,ముంజ విజేందర్, వెంకటేష్,సాగర్,కన్నయ్య, సాంబయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నేత పీవీ నరసింహారావు: కర్నాటి కిషన్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్) ఫ** దేశం గర్వించదగ్గ నేత గా మాజీ ప్రధాని పివి నరసింహారావు నిలిచారని సూర్యా పేట అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ తెలిపారు. శుక్ర వారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....... రాజ నీతిజ్ఞుడిగా పీవీ నరసింహారావు చేసిన సేవలు అపారమని కొనియాడారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయుటలో పి వి నాయక త్వం బలమైన పునాది వేసిందని తెలిపారు. దక్షిణాది ఏకైక తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భారత ప్రధాని పదవి చేపట్టడం మన రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశాన్ని మేధో పరంగా సుసంపన్నం చేయుటలో ఆయన చూపిన దార్శనికత పలువురికి ఆదర్శమని కొనియాడారు.అదేవిధంగా హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్, చరణ్ సింగ్ లకు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోది కి కృతజ్ఞతలు తెలిపారు.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ....

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** రోడ్డు నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కోదాడ డిఎస్పి ప్రకాష్ ,మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ బాబులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. 80 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతో ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై లారీ యజమానులకు, డ్రైవర్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు.అనంతరం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత



నియమాలు పాటించాలి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్సై. యాదవేందర్ రెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగలనాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు,తూనం.కృష్ణ, యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, గుండపునేని నాగేశ్వరరావు విలాస కవి నరసరాజు, అలేటి రాంబాబు, పెద్ది అంజయ్య రఫీతదితరులు పాల్గొన్నారు.

### గృహ జ్యోతి పథకానికి అనుసంధాన ప్రక్రియను

## వేగవంతంగా పూర్తి చేయాలి: ఏడిఈ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే గృహ వినియోగదారులందరూ విధిగా తమ సర్వీస్ నెంబర్ కు మొబైల్ నెంబర్ ఆధార్ లింక్ చేసుకోవాలని మిర్యాలగూడ ఏ డి .ఈ( ఆపరేషన్స్) కోడి రెక్క రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మీటర్ రీడింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో 73000 గృహవిద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని ఈనెల 12లోగా అనుసంధానం చేసే ప్రక్రియలో 54 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. మీటర్ రీడింగ్ కు వచ్చే సిబ్బందికి తమ ఆధార్, కార్డు రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ యిచ్చి, సహకరించి ఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 35% అనుసంధాన ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన వాటిని సి బ్బంది , పారదర్శ



కంగా యుద్ధ ప్రాతిపదికన నిర్ణీత సమయంలోగా పూర్తి చేసినం దుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, నల్గొండ సర్కిల్ టెక్నికల్ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మారం శ్రీనివాస్ లైన్ ఇన్స్పెక్టర్, పరంధాములు లైన్ మెన్ లు, ముత్యాలు సహాయ లైన్ మెన్ లు, సిబ్బంది తదితరులున్నారు.

## కాంగ్రెస్‌తో ఎక్కడ మిలాకత్ కాలేదు

### పార్టీలోనే ఉంటా పార్టీ కోసమే కష్టపడతా...
### అనంతగిరి మండల కార్యకర్తలకు నిత్యం అందుబాటులోనే ఉంటా
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్..

**కోదాడ, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని , కెసిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అనంతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖానాపురం గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమా వేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనంతగిరి మండలం నాయకులను కార్యకర్తలను పట్టించుకో వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాలు దాటి ఎక్కడ మేము వ్యతిరేకంగా పనిచేయలేదు అన్నారు. ఇప్పటికీ పార్టీ విధి విధానాలకే కట్టుబడి ఉన్నామని,



పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు మేము స్పందిస్తూనే ఉన్నామన్నారు. ఎక్కడ ఎవరో చెప్పిన మాటలు నమ్మకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని కార్యకర్తని గుర్తించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీతి నిజాయితీగా మా అమ్మానాన్న నన్ను పెంచారని, వారి నిజాయితీ నిలబెట్టేలా ఒకే పార్టీలో టిఆర్ఎస్ లోనే కొనసాగుతానని, ఎక్కడ వారికి మచ్చ తెచ్చేలా వ్యవహరించ నని ఆయన భావోద్వేగం చెందారు. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన అధికార పార్టీ వారు ఇబ్బందులకు గురి చేసిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఈనెల 13వ తారీకు నల్లగొండలో కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు విశ్వేశ్వరరావు,ఐతబోయిన వెంకటేశ్వర్లు,నల్లా భూపాల్ రెడ్డి, ఎండిఅఫ్జల్,పి.వీరయ్య, రాజమోహన్ రెడ్డి,గరిడేపల్లి సైదులు, ఆయా గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరత్నం, రామా నాయక్,పూర్ణచంద్రరావు, ధన్వంతరెడ్డి,రామకృష్ణ,రేవల్లె కృష్ణ,కొల్లు సుబ్బారావు,నరేందర్ రెడ్డి,శంకర్,శ్రీనుబాబు, హనుమంతు వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి: ఎస్పీ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన లను పాటించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలి పారు. శుక్రవారం సూర్యా పేట పట్టణం పబ్లిక్ క్లబ్ లో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారకులైతే పది సంవత్సరముల జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. జీవితం ఎంతో విలువైనదని నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో జీవితాలను ఆగం చేసుకోకూడదని సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా ,డిఎస్పి నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ ,ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09( నినాదం న్యూస్):** మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలను పరిశీలించారు. జిల్లాలో అన్ని మండల పరిధిలలో గల జిపి లలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలు సరైన రీతిలో నమోదు కాకపోవడంతో మండల ప్రత్యేక అధికా రుల పర్యవేక్షణలో తహ సిల్దార్లు ఎంపీడీవోలు ,జిపి ల సమక్షంలో తప్పులను సరి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక యాప్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.మున్సిపాలిటీలలో నమోదు కార్యక్రమాన్ని రెండు రోజులలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గరిడేపల్లి తహసిల్దార్ కవిత ,ఎంపీడీవో వనజ, నేరేడుచర్ల తహసిల్దార్ సైదులు ,ఎంపీడీవో శంకరయ్య, ప్రత్యేక అధికారి రాజేశ్వరి ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతాబాబు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోదాడ పట్టణానికి చెందిన చింతాబాబు మాదిగ నియమిం పబడినారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య ఆధ్వర్యంలో చింతాబాబును తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.చింతాబాబు మాదిగ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధనకై, మాదిగలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను చేసిన పోరాటాలను గుర్తిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు వేస్తూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేసే దిశగా తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వలన పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేక విద్యకు దూర మవుతున్నారని అన్నారు జిల్లాలో రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఉన్నాయని జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో శ్యామ్, మధుకర్, మల్లేష్, రవి, మధు ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


### ప్రత్యేక బస్సులను మేడారం వెళ్లే భక్తులు

## సద్వినియోగం చేసుకోవాలి..

### డిపో మేనేజర్ రవి చందర్..

**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** : పరకాల డిపో నుండి మేడారం జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగినది ప్రయాణికులు ప్రత్యేక బస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం రవి చందర్ చందర్ అన్నారు. ఈనెల తేదీ 19. నుండి 24 . వరకు 262 ప్రత్యేక ఆర్టిసి బస్సులను పరకాల డిపో నుండి ఏర్పాటు చేశారు. మన డిపోలో 42 బస్సులు మిగతా డిపో నుండి 220 బస్సులను తీసుకుం టున్నామని పరకాల డిపో పరిధిలో మూడు మేడారం క్యాంపులు నుండి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని ఒకటి పరకాల పశువుల సంత నుండి 192 బస్సులు రెండవ క్యాంపు చిట్యాల నుండి 40 బస్సులు మరియు ములుగు గణపురం నుండి 30 బస్సులను ప్రయా ణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. పరకాల నుండి పెద్దలకు 250/బి రూపాయలు పిల్లలకు 150/బి రూపాయలు చిట్యాల నుండి పెద్దలకు 250 రూపాయలు మరియు పిల్లలకు 150 రూపాయలు మరియు ములుగు గణపురం నుండి పెద్దలకు 200 రూపాయలు పిల్లలకు 110 రూపాయలు కేటాయించడం జరిగినదని అన్నార రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు అందజేసే ఉచిత బస్సు ప్రయాణం అలాగే కొనసాగుతుందని అన్నారు ప్రతి మహిళ తప్పనిసరి ఒరిజినల్ ఆధార్ కార్డ్ వెంట తీసుకొని రాగలరు కండక్టర్ కు ఒరిజినల్ ఆధార్ కార్డును చూపించి ఉచిత బస్సు ప్రయాణం వినియోగించుకోగలరు ఆర్టీసీ వారికి మహిళలం దరూ సహకరించగలరని కోరడం జరిగినది ఈనెల 11. ఆదివారం రోజు నుండి పరకాల బస్ స్టేషన్ నుండి మేడారం జాతరకు బస్సులను నడపబడును ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ ఎం రవి చందర్ తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు



**చింతపల్లి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లకు మండల స్థాయి పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం ,వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నీసా బేగం, ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి.గౌసొద్దీన్, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఆస్తి పన్ను వసూలు 100% పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**



వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్) వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో తక్షణమే తాగునీటి సమస్య లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సు నందులాల్ పవర్ అధికారులను ఆదేశించారు ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని ప్రతి ఇంటికి తిరిగి తాగు నీటి సమస్యను తెలుసుకోవాలి.పారిశుధ్యం, చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి 100 కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ భవనాలను గుర్తించి పునఃపరిశీలన చేసి నివేదికఇవ్వాలన్నారువనపర్తిమున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్అధికారులతో సమీక్షనిర్వహించారు .పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని మార్చి గడువు లోగా వంద శాతం పన్ను వసూలు కు బృందాలను ఏర్పాటు చేసి వేగంగా పన్ను వసూళ్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

కమర్షియల్ ప్రాపర్టీ లకు సంబంధించి బిల్లులు వసూలు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.100 శాతం కమర్షియల్ ప్రాపర్టీ లను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీ కి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు, వీడియోలు గ్రూపులో పెట్టాలని వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరా పై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.తాగునీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం చేయాలనీ తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్ విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పునఃప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అగ్రిగోల్డ్ లే-అవుట్ సంస్థకి నోటీసులు.వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే-అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి లో ఏర్పాటు చేసిన అన్ని లే-అవుట్ లను పరిశీలించాలని గ్రామ పంచాయతీ లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్ లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ పేరున చేసారా లేదా పరిశీలించాలని లేని పక్షంలో చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం: అడిషన్ కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయు లు విధులు, హక్కులే కాకుండా సామాజిక సేవలో ముందుండడం అభినందనీయ మని జిల్లా అడిషన్ కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూ భవన్ సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో జిల్లా అడిషన్ కలెక్టర్ యాదిరెడ్డి ముఖ్య అధితిగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 80 మంది ఉపాధ్యాయులు రక్త దానం చేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటి వారికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మోహన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ ఆవిర్భావ దినోత్సవం లో సంఘ సీనియర్ కార్యకర్తలు సచ్చిదానందం, రామారావ్, చలం లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు నాయకులు పెంట జలంధర్, రచ్చ మురళి, రవీంధర్ రెడ్డి, అంబెల్లి శంకర్,మహిళా నాయకులు రాద, ఆశ జిల్లాలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## పీవీకి భారత రత్న ప్రకటించడం పట్ల

# అర్బన్ ఎమ్మెల్యే హర్షం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** దేశ ప్రధానిగా, ఉమ్మడి ముఖ్యమంత్రిగా సేవలందించి తెలుగోడి గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన వ్యక్తి పి.వి.నర్సింహారావు అని ఆయకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటిం చడం పట్ల అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓరుగల్లు జిల్లా నర్సంపేట, లక్నెపల్లి గ్రామంలో లొ రుక్మబాయ్, సీతారామరావు దంపతు లకు మారుమూల గ్రామం లో జన్మించి రాజకీయంగా అంచెలాంచెలుగా ఎదిగి రాష్ట్ర శాఖలో వివిధ మంత్రిపదవులు చేసి ఉమ్మడి దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను పునరుద్ధించిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని,రాజకీయంగానే కాకుండా కళ, సాహిత్యంలో కూడా మంచి పట్టు ఉన్న వ్యక్తి వేయి పడగాలు అనే నవలను హిందీలో అనువాదించినందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించారన్నారు. పీవీకి భారతరత్న రావడం చాలా సంతోషం అని పీవీ చేసిన సేవలు గుర్తించి భారత రత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కి ధన్యవాదములు తెలిపారు.

# 'ఎర్రజొన్న'కు పూర్తి స్థాయి ధర

**క్వింటాకు రూ. 3500 లకు తగ్గకుండా ధర చెల్లిస్తామని ట్రేడర్ల హామీ.. సీడ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** ఎర్రజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీడ్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఎర్రజొన్న దిగుబడులు చేతికందు తున్న నేపథ్యంలో, శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ వ్యవసాయ అధికారులు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి కొనుగోళ్లు జరగాలని, ఒకవేళ రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఎర్రజొన్న సాగు చేసిన విస్తీర్ణం, పంట దిగుబడులు, రైతులతో ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విఫణిలో ఎర్రజొన్న పంటకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి సేకరించిన ఎర్రజొన్న పంటను ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని, అక్కడ ఎర్రజొన్నను పశువులకు దాణాగా వినియోగిస్తారని సీడ్ కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈసారి పంటకు మార్కెట్లో ఆశించిన రీతిలోనే ధర పలుకుతోందని తెలిపారు. పంట వెరైటీలను బట్టి క్వింటాకు రూ. 3500 నుండి 4300 వరకు ధర లభిస్తుండగా, తాము కూడా రైతులతో అదేరీతిలో బైబ్యాక్ ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడిప్పుడే పంట కోతలు ప్రారంభం అయ్యా యని, మరో పక్షం రోజుల తరువాత పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందుతాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుం డా గతేడాది తరహాలోనే ఈసారి కూడా రైతుల నుండి మద్దతు ధరకే ఎర్ర జొన్న పంటను సేకరిస్తామని, సీజన్ చివరి దశ వరకు కూడా క్వింటాకు కనీస మద్దతు ధరగా రూ. 3500 వరకు చెల్లిస్తామని ట్రేడర్లు స్పష్టమైన హామీ ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పర్య వేక్షణ జరపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలను అప్రమత్తం చేసి ఎర్రజొన్న క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలన జరిపించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లింస్తున్నారా లేదా అన్నది పరిశీలిం చాలని అధికారులకు హితవు పలికారు. ఎవరైనా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసగించే చర్యలకు పాల్పడితే జిల్లా యంత్రాంగం ఉపేక్షించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నిజామాబాద్ డీసీఈబీ కార్యదర్శి సీతయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ పాఠశాలలో దివ్యాంగులు, మానసిక, అంగవైకల్య విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరి సిద్దయ్య, విద్యార్థులు ఉన్నారు.

# ఎక్సైజ్ కస్టడీ నుండి తప్పించుకుంది విక్రయిత కాదు..

## - ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్

**ఆర్మూర్, పీబ్రవరి 9(నినాదం న్యూస్)** ఆర్మూర్, గోవింద్ పెట్. వెళ్లే దారిలో గాంధీ నగర్, ప్రాంతంలో చెట్ల పొదల్లో ఒక వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడఅన్న అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా అక్కడ ఆ వ్యక్తి గంజాయి విక్రయించడం లేదని తను సిగరెట్ లో తంబాకు తీసి అతని వద్దనున్న గంజాయి ఆ సిగరెట్ లో నింపుకొని త్రాగుతుండగా విచారణ నిమిత్తం పోలీసులు అతనిని పట్టుకొని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి అతనికి గంజాయి అమ్మిన వారి వివరాలు తెలుసుకోవడానికి విచారణ చేస్తున్న సమయంలో వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.సదురుఆ వ్యక్తికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించే సమయంలో బాత్రూం కు వెళ్తానని చెప్పడంతో ఆ వ్యక్తి వెంబడి సెంట్రీ ని ఇచ్చి పంపడం జరిగింది, అతను బాత్రూం నుండి బయటకు రాగానే ఒక్కసారిగా పరిగెత్తి గోడదూకి పారిపోయాడు.అక్కడే ఉన్న సెంట్రీ కేకలు వేయడంతో పట్టుకోడానికి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది.వారి కుటుంబ సభ్యులకు చెప్పి పంపించడం జరిగినది ఆ వ్యక్తి గంజాయి త్రాగాడు తప్ప అమ్మాలేదుఅని ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్,పాత్రికేయుల సమక్షంలోవివరణ ఇచ్చారు. ఆ వ్యక్తి నీ పట్టుకోవడానికి నిఘా పెట్టమని త్వరలో పట్టుకుంటామని అన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో మొబైల్‌షాప్ దగ్ధం

**రూ.8 లక్షల ఆస్తి నష్టం**




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** నగరంలోని తిలక్ గార్డెన్ కాంప్లెక్స్‌లో గల హైటెక్ మొబైల్ షాప్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్ర వారం తెల్లవారుజామున హైటెక్ మొబైల్ షాప్‌లో పొగలు బయట కు రావడంతో చుట్టు ప్రక్కల వారు గమనించి షాక్ యజమా నికి సమాచారం అందించారు. వెంటనే షాప్ కు వచ్చి చూసే సరికి సామాగ్రి మొత్తం బుగ్గి అయింది. ఎప్పటిలాగే రాత్రి షాపు మూసివేసి వెళ్లాననీశుక్రవారం ఉదయం దుకాణం పక్కన ఉన్న స్థానికులు మొబైల్ షాప్ నుండి పొగ వస్తుందని సమాచా రం ఇవ్వడంతో హుటాహుటిన దుకాణానికి వచ్చానని బాధితు డు మోయిజ్ తెలిపారు. షార్ట్ సర్క్యూర్ తోనే అగ్ని ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఈప్రమాదంలో మొబైల్స్, కంప్యూ టర్స్, సీసీ కెమెరాలు కాలిపోయాయని సుమారు రూ.8 లక్షల నష్టపోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో విజయబాబు అగ్నిప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు.

## 10, 11న ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ సమీఉద్దీన్



**మిర్యాలగూడ ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ పట్టణంలోని అమ్మ టిఫిన్ సెంటర్ సమీపం రెడ్డికాలనీలో గల మేడిక్యూర్ హాస్పిటల్ అండ్ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 (శని ఆదివారాల)లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాస్పటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ ఎండి సమీఉద్దీన్ తెలిపారు. డాక్టర్ ఫీజు ఉచితమని, బీపీ, షుగర్, హెచ్.బి.ఏ.1.సి. టెస్ట్, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్, పరీక్షలు ఉచితంగా చూస్తామని డాక్టర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు రెండు రోజులపాటు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు. అదేవిధంగా హాస్పటల్లో రూ.100/లకే (ఈసీజీ) తీయబడుతుందని ఆయన తెలిపారు. వివరాలకు 9492379494, 9492389494 నెంబర్లలో సంప్రదించాలని డాక్టర్ సమీఉద్దీన్ కోరారు.

## మునగాల ఆదర్శకు కేతిరెడ్డి ఫౌండేషన్ ఆపన్న హస్తం



**మునగాల, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం మునగాల మండలం గణపవరం కి చెందిన కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కేతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా పెద్ద మనసుతో సుమారుగా రెండు లక్షల రూపాయల (2,00,000/-) విలువ చేసే విద్యార్థిని విద్యార్థులకు కూర్చోవడానికి అవసరమైనటువంటి డ్యూయల్ డెస్క్ బెంచీలు (50) ను పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి కి శుక్రవారం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థిని విద్యార్థులు కేతిరెడ్డి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షనీయం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి**



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్ )** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023 -24 సంవత్సరములో దేశంలో ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించడం హర్షనీయమని బిజెపి కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భారతరత్న అవార్డు 1954లో ప్రారంభించారని దేశంలో 53 మందికి ఇచ్చి చివరగా 2019లో ముగ్గురికి ఇచ్చారని, 2020 నుండి 23 వరకు ఎవరికీ అవార్డులు ప్రకటించలేదని ఈ సందర్భంగా తెలిపారు. దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎల్కే అద్వానీ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, ఎమ్మెస్ స్వామినాథన్, చౌదరి చరణ్ సింగ్, తెలుగు బిడ్డ దేశ ప్రజల కొరకు ఎనలేని సేవలు అందించిన మహనీయుడు పీవీ నరసింహ రావుకి అవార్డు ప్రకటించి వారి కుటుంబ సభ్యు లకు నేడు ప్రధానమంత్రి చేతుల మీదుగా భా౦తరత్న అవార్డును అందజేసి కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని తెలిపారు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మన తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ దేశ%శీ%లో గల అత్యున్నత కలిగిన భారతరత్న ను అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మా తెలుగువారందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముని కుమార్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం నాయకులు మేకల అనిల్ కుమార్, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు మీటర్ బిల్లును తెలుగులో ముద్రించాలి

**తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కరెంటు మీటర్ వినియోగదారులందరికీ కరెంటు బిల్లును తెలుగులో ముద్రించి ఇవ్వాలని తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయ అధికారి ఏఈ నిఖితకు తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. సుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని కరెంటు వినియోగదారులకు తెలుగులో బిల్లు ఇచ్చినట్లయితే కరెంటు వాడకం, ఎన్ని యూనిట్ల విద్యుత్ వియోగించామని సమా చారాన్ని తెలుసుకోవచ్చు అన్నారు. దేనికి ఎంత అవుతుంది అనే అన్ని విషయాలను చూసుకోగలు గుతారన్నారు. అదేవిధంగా యూనిట్ల వారిగా ఎంత కరెంటు వినియోగించుకుంటే ఎంత అమౌంట్ అవుతుంది అని యూనిట్ ల వారిగా ఇచ్చినట్లయితే ప్రతి వినియోగదారుడు వాటిని చూసుకోగలు గుతాడన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి లైన్మెన్,హెల్పర్లు ఏఈలు నెంబర్లను వార్డులలో ప్రధాన కూడలి వద్ద గోడలపై వ్రాసి ఉంచినట్లయితే ప్రతి వినియోగదారునికి ఉపయోగకరంగా ఉంటుందని, వినియోగదారునికి ఎలాంటి సమస్యలు ఉన్న వారికి ఫోన్ చేసి కనుక్కోగలుగుతారాని, కరెంటు మీటర్ కి దరఖాస్తు సంబంధించినటువంటి పత్రాలను కూడా ఆఫీసులలో ఏర్పాటు చేయా లన్నారు. డిజిటల్ మీటర్ ఉండటం వల్ల విద్యుత్ వినియోగదారులకు అధిక బిల్లులు వస్తున్నాయని, విద్యుత్ డిజిటల్ మీటర్లను తీసివేసి పాత పద్ధతి ద్వారానే మీటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సేవా సంఘం ఉపాధ్యక్షులు చేగొండి మురళి యాదవ్,దాసరాజు జయరాజు, వెంకటేశ్వర్లు,లతీఫ్,బాసిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ



**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** నడికూడ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్ఎస్సి విద్యార్థుల అందరికీ పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు.కార్యక్రమానికి హనుమకొండ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ముఖ్య అతిథులుగా మండల తిరుపతిరెడ్డి విచ్చేసి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ స్కేల్, పెన్సిల్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి మంచి జిపిఏ తెచ్చుకొని జిల్లాలోనే ప్రథమ స్థానంగా నిలవాలని విద్యార్థులతో అన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే మంచి నాణ్యమైన గుణాత్మక విద్యా దొరుకుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన వారు ఎందరో ఐఏఎస్, ఐపీయస్ ఆఫీసర్లుగా ఉన్నత స్థాయిలో నిలిచారని కూడా అన్నారు. వరంగల్ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని అన్నారు. హనుమకొండ జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు, విద్యార్థుల విద్యాభివృద్ధికి కూడా తోడ్పడుతుందని అన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలైన ఉమా, కవిత, పుష్ప, సునీత, రజిత, శ్రీదేవి, కృపమ్మ,మహిళ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి కట్టుకోజ్వల సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ప్రకాష్ రావు, నూతి వేణుగోపాలస్వామి, జిల్లా బాధ్యులు జగన్నాథం, బాలాజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై చేతులెత్తేసిన కాంగ్రెస్

- బడ్జెట్ సాక్షిగా హామీల అమలుపై చేతులెత్తేసిన కాంగ్రెస్
- ఎన్నికల హామీల అమలు రూ.5 లక్షల కోట్లకుపైగా నిధులు కావాలే..
- బడ్జెట్ కేటాయింపులు రూ. 53 వేల కోట్లు ఏ మూలకు సరిపోతాయి
- రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఇక లేనట్లే ..
- కౌలు, వ్యవసాయ రైతులకు సాయం గాలికొదిలేశారు
- బీసీలను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్
- బీసీ సంక్షేమానికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఏమైంది
- జగిత్యాల జిల్లా మేడిపల్లి ప్రజాహిత యాత్రలో బండి సంజయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
రాష్ట్ర బడ్జెట్ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే రూ. 5 లక్షల కోట్లకుపైగా నిధులు అవసరమవుతాయని, బడ్జెట్ లో మాత్రం రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించడం విడ్డూరమన్నారు. బడ్జెట్ సాక్షిగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేమని చేతులెత్తేసిందన్నారు. వీటితోపాటు కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థిక సాయం హామీపై బడ్జెట్ లో ఊసే లేదన్నారు. బీసీలను సైతం దారుణంగా వంచించిందన్నారు. ఏటా బీసీ సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సైతం బడ్జెట్ లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నరేంద్రమోదీ ఓబీసీ కాదంటూ హేళన చేస్తున్న రాహుల్ గాంధీది అసలు ఏ కులమో, ఏ మతమో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కు అండగా శ్రీరాముడు, నరేంద్రమోదీ ఉన్నారని కాంగ్రెస్, బీఆర్ఎస్ ల పక్షాన రజాకార్ల పార్టీ రాక్షసులున్నారని ఎద్దేవా చేశారు. రామరాజ్యం కావాలో... రాక్షసుల రాజ్యం కావాలో ఆలోచించాలని ప్రజలను కోరారు. కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసమే తన జీవితాన్ని ధారపోశానని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం విహార యాత్రకు వెళ్లినట్లుగా అప్పుడప్పుడు వచ్చిపోతూ తనపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఏం చేశాడో? నరేంద్రమోదీ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించిందో, ప్రజల సంక్షేమం కోసం ఎన్ని పథకాలను అమలు చేస్తుందే చెప్పేందుకే ప్రజాహిత యాత్ర చేపట్టినట్లు చెప్పారు. నరేంద్రమోదీని తిరిగి ప్రధానమంత్రి చేయడమే ప్రజాహిత యాత్ర లక్ష్యమన్నారు. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లిలో ఈరోజు బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ప్రారంభించారు. గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ వారి సమస్యలపై ఆరా తీస్తూ ముందుకు సాగారు. అంతకుముందు ప్రజాహిత ప్రారంభం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బడ్జెట్ పై స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. బండి సంజయ్ ప్రసంగంలోని బడ్జెట్ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసింది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్లకుపైగా అవసరం. బడ్జెట్ లో హామీల అమలు కోసం కేటాయించిన నిధులు రూ.53 వేల కోట్లు మాత్రమే. బడ్జెట్ సాక్షిగటా బీసీలను దారుణంగా వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యకు 16 శాతం నిధులు కేటాయిస్తామని హామీని పూర్తిగా విస్మరించిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతనేలేదు. ఎన్నికల హామీలను నెరవేర్చలేమని బడ్జెట్ సాక్షిగా చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.పీవీ నర్సింహారావును దారుణంగా వంచించిన పార్టీ కాంగ్రెస్. పీవీ చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్యక్రియలు కూడా జరపని నీచమైన పార్టీ కాంగ్రెస్. పీవీ ఘాట్ ను కూల్చేస్తామని మజ్లిస్ వార్నింగ్ ఇస్తే కనీసం నోరుమెదపని పార్టీ కాంగ్రెస్. పీవీ ఘాట్ పై చేయి వేస్తే దారుస్సలాంను కూల్చేస్తానని వార్నింగ్ ఇచ్చిన పార్టీ బీజేపీ. పీవీ కాంగ్రెస్ వాడైనప్పటికీ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రత్న పురస్కారం ఇచ్చిన ఘనత బీజేపీదే అన్నారు.

## రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతము చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్రకార్యదర్శి గుంటి ఎల్లయ్య ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని విద్య అంతా ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి అందరికీ సమానమైన విద్య అందించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనే భావనతో ఈ సభలు జరుగుతున్నాయని తెలిపినారు.అంతరాలు లేని విద్య ప్రభుత్వ బాధ్యత. ప్రజల హక్కు అనే ప్రధాన అంశంగా, కామన్ స్కూల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,అతిథులుగా రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు హాజరవుతారు. ఆత్మీయ అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం , ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ గారలు హాజరుకానున్నారు ప్రొఫెసర్ కాశీమ్ లు వివిధ సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యారంగ అంశాలపై వక్తలు సందేశాలు ఇవ్వనున్నారని తెలిపినారు. ఇందులో భాగంగా జమ్మికుంట, ఇల్లందుకుంట మండలాల్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొండపాక తిరుపతి జమ్మికుంట, ఇల్లందుకుంట మండల బాధ్యులు బాబాన్న,కోడిగూటి తిరుపతి, మర్రి అవినాష్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్, పోచంపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఈనెల 13న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని, సభను విజయవంతం చేయాలని కోరిన భువనగిరి నియోజకవర్గ సభ ఇంచార్జ్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఈ కార్యక్రమంలో భువనగిరి యాదాద్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసిలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

- కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సౌకర్యాలు
- విశాలమైన గ్రంథాలయం, ల్యాబ్‌లు



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొంది ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాలను బంగారు మయం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజశేఖర్ అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రూపొందించిన డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్‌ని ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ కడారి సురేందర్ రెడ్డి గారు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించేందుకుగాను పోస్టర్లను రూపొందించి ప్రతి కళాశాలకు అందజేస్తున్నారని అంతేకాకుండా వారు స్వయంగా అడ్మిషన్ల కోసం జూనియర్ కళాశాలను సందర్శిస్తున్నారని అన్నారు. వారి మార్గ దర్శకత్వంలో మా అధ్యాపక బృందం కూడా వివిధ జూనియర్ కళాశాలలను అలాగే మోడల్ స్కూళ్లను సందర్శించి అడ్మిషన్లు పెంపొందించేందుకు విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో పి హెచ్ డి ,నెట్, సెట్ అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. టీఎస్ కేసి ద్వారా ఉద్యోగాలకు అవసరమయ్యే కంప్యూటర్ శిక్షణ, భాష నైపుణ్యాలను , ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వ్యక్తిత్వ వికాసహాలను పెంపొందించడమే కాకుండా సామాజిక సేవ చేయడం విద్యార్థుల బాధ్యతగా ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని వారు కొనియాడారు. అలాగే డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,గ్రంథాలయాల్లో ఇ బుక్స్ అందుబాటులో ఉన్నాయని, యువతరంగం కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక కళలను వెలికి తీయడం జరుగుతుందని, జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులను పరిశోధన వైపు అడుగులు వేసే విధంగా నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రగతికి సోపానాలు కాబట్టి ఇట్టి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రెటరీ,టిజిసిజిటిఎ కళాశాల యూనిట్ అధ్యక్షులు డాక్టర్ ఎం.రామ మోహన్ రావు , సెక్రెటరీ రేణ ఈశ్వరయ్య అధ్యాపకులు మహేందర్ రావు, డాక్టర్ బి. సువర్ణ, వి .స్వరూప రాణి, డాక్టర్ ఇ.రవి, ఎల్ .రవీందర్, దేవేందర్ రెడ్డి, మమత, అనూష, అరుణ్ రాజ్, సాయి ,శ్రీనివాస్ లైబ్రేరియన్ ఎ.భీమారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విలువలు పెంపొందించుకోవాలి

- ఆత్మ జ్ఞాన సమావేశంలో గుంటి రాజయ్య



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
మానవ జన్మ చాలా ఉత్తమమైనదని అటువంటి మానవ జన్మ చాల సంక్లిష్టములో సాగుతున్నదని అటువంటి మానవ జన్మలో మనం చాలా సుఖవంతంగా ముందుకు సాగాలంటే ప్రతినిమిషం ప్రశాంతంగా గడుపాలని అందుకు ధ్యానం చాలా ఉత్తమమైదని చిన్నతనమునుండే అలవాటు చేసుకోవాలని విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కనీసం 30 నిమిషాలు ధ్యానం చేయడం అవసరమని, ధ్యానం ద్వారా చక్కటి మానసిక స్థితి పొందవచ్చునని తద్వారా విద్యలో రానించవచ్చునని బ్రమ్మకుమారీస్ గుంటి రాజయ్య వివరించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల జమ్మికుంటలో జరిగిన ఆత్మజ్ఞాన సమావేశములో వివరించారు. బ్రమ్మకుమారీస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి గురువులు బోధించే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని చక్కని నడవడికతో ముందుకు సాగాలని తెలిపారు. జమ్మికుంటలో ఉన్న బ్రమ్మకుమారీస్ విశ్వావిద్యాలయం వారి అధ్యాయన కేంద్రానికి వచ్చి ఆత్మ జ్ఞానస్థితిని పొందాలని బ్రమాకుమారీస్ సంపత్ కుమార్ పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సుధాకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరుల ఉదారత



**వెల్గటూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధారులు ఇటీవలే అకాల మరణం చెందిన సహచర మాల దారుడు,వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన మేర లచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.మాల ధారణ సమయంలో మేర లచ్చయ్య అయ్యప్ప మాల దారుడు మెట్ల పై నుండి పడి ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు.సహచర స్వాములు మాల విరమణ అనంతరం శనివారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,కొంత ఆర్థిక సహాయం,బియ్యం అందజేశారు.కార్యక్రమంలో మాల విరమణ చేసిన స్వాములు పాల్గొన్నారు.

## బండి పాదయాత్ర కేవలం ఓట్ల కోసమే..

- ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారు
- కవితను కాపాడింది మీరు కాదా
- కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నేడు నగరంలోని ప్రెస్ భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ,ఒకపక్క ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుంటే కరీంనగర్ యం.పి బండి సంజయ్ మాత్రం నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసి పాదయాత్ర పేరుతో సానుభూతి రాజకీయాలకు తెరలేపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయో కూడా చెప్పలేని అసమర్థ నాయకుడు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాదయాత్రలు చేయడం తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకు ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఓట్ల కోసం మాత్రమే పాదయాత్రలు చేయడం తప్ప ఏనాడూ ప్రజల బాధలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగిన సమయంలో మసీదులు కూల్చుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికే పరిమితమయ్యారు, తన సొంత పార్టీలోనే అసమ్మతిని ఎదుర్కొన్న బండి సంజయ్ ఇతర పార్టీల నేతలకు సూక్తులు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, బాలబద్రి శంకర్, మహమ్మద్ ఆమేర్, పరుశురాం గౌడ్ పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్ లో నిర్వహిస్తున్న ఈవియం వివి ప్యాడ్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఎఫ్ ఎల్ సి ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డి.అర్.ఓ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ సత్తినేని శ్రీనివాస్, బీజెపీ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యా డపు ఆగయ్య, బిఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, ఎం.ఐఎం బర్కత్ అలి తదితరులు పాల్గోన్నారు.

# తొలిరోజు ప్రజాహిత యాత్ర విజయవంతం

- ఊరూరా తిరుగుతూ గడప గడపను తాకుతూ యాత్ర సాగించిన ఎంపీ
- మోదీ సంక్షేమ ఫలాలు, కేంద్ర నిధులను వివరిస్తున్న బండి సంజయ్
- కేంద్ర నిధులపై గ్రామాల వారీగా అంటించిన వాల్ పోస్టర్ల వద్ద జనంతో మాట్లాడిన సంజయ్
- పిల్లలతో సెల్ఫీలు దిగుతూ మహిళలు, వృద్ధులను పలకరిస్తు సాగిన యాత్ర
- కథలాపూర్ సమీపంలోని సరికొండలో రాత్రి బస చేయనున్న సంజయ్
- రేపు కథలాపూర్, రుద్రంగి, చందుర్తి మండలాల్లో కొనసాగనున్న ప్రజాహిత యాత్ర



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**
తొలిరోజు ప్రజాహిత యాత్ర మేడిపల్లి మండలంలో సూపర్ హిట్ అయ్యింది. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో మేడిపల్లి మండల కేంద్రంలో ప్రారంభించిన యాత్రకు వేలాది మంది జనం తరలివచ్చారు. వారిని ఉద్దేశించి కేంద్ర పథకాలను వివరిస్తూ, మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించిన బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం ఊరూరా తిరుగుతూ.. గడప గడపకు వెళుతూ యాత్ర కొనసాగించారు. తొలిరోజే యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. యాత్రలో భాగంగా మేడిపల్లి మండలంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ ఎంపీ ముందుకు సాగారు. ప్రజల కష్టాలను తెలుసుకొని భరోసా కల్పించారు. యాత్రలో సంజయ్ తో సెల్ఫీ దిగిందేకు మహిళలు,యువతులు పోటీపడ్డారు.పార్లమెంట్ పరిధిలోని ప్రజా సమస్యలే ధ్యేయంగా బండి సంజయ్ ప్రజాహిత యాత్ర మొదలెట్టారు. అందులో భాగంగానే తొలి రోజు యాత్ర మేడిపల్లి, కొండాపూర్ , రంగాపూర్, భీమారం, మన్నేగూడ గ్రామాల మీదుగా సాగింది. యాత్రలో భాగంగా వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను సంజయ్ తో ఏకరువు పెట్టుకున్నారు. దీంతో ప్రభుత్వంతో కొట్లాడైనా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని..ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంజయ్ భరోసా కల్పించారు. ప్రజాహిత యాత్రలో చిన్నారుల ఆనందానికి అవధుల్లేవు. కాషాయ జెండా చేతపట్టి సంజయన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజాహిత యాత్రలో సంజయ్ అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగారు. ఇక కాషాయ పార్టీ కార్యకర్తల ఉత్సాహం అంతా ఇంతా కాదు మాతృమూర్తికి పాదాభివందనం.ప్రజాహిత’ యాత్రకు బయల్దేరే ముందు బండి సంజయ్ తన మాతృమూర్తికి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. గత పాదయాత్ర మాదిరి ఈ యాత్ర విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని మహాశక్తి ఆలయంలో సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# పుదీనా రోజూ తింటే..



**పుదీనా ఆకులు.. వీటి వాసన చూస్తేనే మూడ్ అంతా రిఫ్రెష్ అయిన ఫీలింగ్ వస్తుంది. వంటల్లోనూ మంచి రుచి, వాసన అందించడానికి పుదీనాను వాడుతుంటారు. పుదీనా వంటల టేస్ట్ పెంచడానికే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొన్ని పుదీనా ఆకులు మన ఆహారంలో, టీ రూపంలో తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?**

పుదీనాలోని ఔషధ గుణాలు.. జీర్ణ సమస్యలను దూరం చేయడానికి సహాయపడతాయి. ఇరిటబుల్ బవల్ సింద్రోమ్ (ఐబీఎస్) ఉన్న వ్యక్తులు పుదీనా వారి డైట్‌లో చేర్చుకుంటే మేలు జరుగుతుం దని నిపుణులు అంటున్నారు. ప్రతి రోజూ ఉదయం పుదీనా ఆకులు, పుదీనా టీ తాగితే కడుపు ఉబ్బరం, గ్యాస్, వికారం సమస్యలు దూరం అవుతాయి. పుదీనా కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు తక్షణ ఉపశమనం ఇస్తుంది. కడపు నొప్పిని తగ్గించే శక్తి పుదీనాలో ఉంది. వంటి సమస్యలు తగ్గుతాయి.



పుదీనాలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. చర్మాన్ని సంరక్షిస్తాయి. పుదీనాలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. పుదీనా చర్మానికి తాజాదనం అందిస్తాయి, రియాక్టివేట్ చేస్తాయి.

పుదీనాల్లో మన ఆరోగ్యానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలు ప్యాక్ చేసి ఉన్నాయి. పుదీనాలో విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకుల్లోని విటమిన్ సి, రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సి డెంట్‌గా పనిచేస్తుంది. పుదీనాలో ఐరన్, మాంగనీస్, ఫోలేట్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీవక్రియ విధులు, కణాల పెరుగుదలకు తోడ్పడతాయి

**జీర్ణక్రియకు మేలు చేస్తాయి..**

**నోటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది..**

పుదీనా.. శ్వాసను తాజా ఉంచుతుంది. తద్వారా హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి తోడ్పుతుంది. పుదీనా ఆకులు నమిలితే.. నోరు రిఫ్రెష్‌గా ఉండటమే కాదు.. చిగుళ్లు, దంతాల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మీరు నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. రోజూ పుదీనా ఆకులు నమలండి.

**అలెర్జీల నుంచి ఉపశమనం ఇస్తుంది..**

పుదీనాలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. పుదీనా అలెర్జీలు, ఆస్తమా వంటి.. శ్వాసకోస పరిస్థితులకు చెక్ పెట్టడానికి సహాయపడతాయి. పుదీనా ఆకుల వాసన చూసినా, పుదీనా టీ తాగినా.. అలెర్జీ లక్షణాల నుంచి ఉపశమనం లభిస్తుంది.



అవని

# గ్యాస్ట్రిక్ సమస్యా..?

**మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇవి మాత్రం తినొద్దు..!**

**గ్యాస్ట్రిక్.. ఇది చాలామంది ఎదుర్కొనే సమస్య. చెడు ఆహార అలవాట్లు, నిశ్చలజీవనశైలి, నిద్రలేమి, ఒత్తిడి వంటి కారణాల వల్ల గ్యాస్ట్రిక్ సమస్య ఇబ్బంది పెడుతుంది. కొంతమంది అస్తమానం ఈ సమస్యతో బాధపడుతూ ఉంటారు. గ్యాస్ ట్రబుల్ ఇబ్బంది పెడుతుంటే.. మన రోజూవారి పనులపైనా ఎఫెక్ట్ పడుతుంది. మీరు ఈ కోవలోకే వస్తే.. మీరు తీసుకునే ఆహారంపై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటే.. గ్యాస్ సమస్య ఇబ్బంది పెడుతుందని నిపుణులు అంటున్నారు. గ్యాస్ట్రిక్ కారణంగా బాధపడేవారు, గ్యాస్ట్రిక్ సమస్యలను నివారించడానికి బ్రేక్‌ఫాస్ట్‌లో ఎలాంటి ఫుడ్స్ తీసుకోకూడదో.. ప్రముఖ పోషకాహార నిపుణురాలు న్మామి అగర్వాల్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వివరించారు.**



**టీ, కాఫీలకు దూరంగా ఉండండి..**



చాలామంది టీ, కాఫీ తాగకుండా.. రోజును స్టార్ట్ చేయలేరు. అయితే ఉదయం పూట టీ, కాఫీ ఎక్కువగా తాగితే.. కడుపులో యాసిడ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యకు దారితీస్తుంది. అంతేకాదు, పాలతో చేసిన టీ, కాఫీ తాగితే.. లాక్టోస్ ఇన్‌టాల రెన్స్‌కూ కూడా దారితీయవచ్చు. దీనికారణంగా, జీర్ణక్రియ సమస్యలు ఎదురవుతాయి. మీరు గ్యాస్ట్రిక్ కారణంగా బాధపడుతుంటే.. ఉదయం పూట టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలు తాగండి.

**ఉదయాన్నే కాలీఫ్లవర్, క్యాబేజ్ తినొద్దు..**



గోబీ పరాఠాను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. గ్యాస్ట్రిక్ సమస్య రాకుండా నివారించడానికి.. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో గోబీ పరాఠీ తినకపోవ డమే మంచిది. మీరు మధ్యాహ్నం పూట గోబీ, క్యాబేటీ పరాఠాలను ఎంజాయ్ చేయవచ్చు. కాలీఫ్లవర్, క్యాబేజ్‌లో సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి, ఇవి జీర్ణం కావడానికి కఠినంగా ఉంటాయి. ఇది కడుపులో గ్యాస్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. వీటికి బదులుగా గుమ్మడికాయ, బచ్చలికూర వంటి లో కార్స్ కూరగాయలు ఎంచుకోవచ్చు.

**యాపిల్స్ తినొద్దు..**



యాపిల్స్‌లో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రోజుకు ఒక యాపిల్ కచ్చితంగా తినాలని నిపుణులు కూడా సూచిస్తూ ఉంటారు. అయితే, ఉదయం పూట యాపిల్, పియర్స్ వంటి పండ్లు తినకూడదని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఫ్రక్టోజ్, ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటాయి. ఇవి ఉబ్బరం, గ్యాస్‌కు కారణం అవుతాయి. బదులుగా, మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను చేర్చడానికి మీరు కొన్ని బెర్రీలను తీసుకోవచ్చు.

**పచ్చి కీరా, ఉల్లిపాయులు..**

మీ బ్రేక్‌ఫాస్ట్‌లో కీరా, ఉల్లిపాయల సలాడ్ తినే అలవాటు ఉంటే.. వెంటనే మానేయండి. పచ్చికూరగాయల్లో.. ముఖ్యంగా దోసకాయ, ఉల్లిపాయలలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది విచ్ఛిన్నం కావడానికి కొంత సమయం పడుతుంది, దీని కారణంగా గ్యాస్ ఏర్పడే అవకాశం ఉంది. మీ బ్రేక్‌ఫాస్ట్ ఉడికించిన ఆహారం తినడానికే.. ప్రాధాన్యం ఇవ్వండి

# హెచ్‌డీఎఫ్‌సీ స్పెషల్ స్కీమ్.. వడ్డీ పెంపు

## రూ.1 లక్ష జమ చేస్తే ఎంతొస్తుంది?

దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఎంపిక చేసిన టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను ఫిబ్రవరి 9వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు మెచ్యూరిటీ టెన్యూర్ కలిగిన డిపాజిట్లపై వడ్డీ రేటు గరిష్ఠంగా 3.5 శాతం నుంచి 7.75 శాతం వరకు ఆఫర్ చేస్తోంది. అలాగే 18 నెలల నుంచి 21 నెలలోపు టెన్యూర్ కలగిన స్పెషల్ స్కీమ్ పై వడ్డీ రేటును 7 శాతం నుంచి 7.25 శాతానికి పెంచింది.

స్పెషల్ టెన్యూర్ ఎఫ్‌డీ

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుతం 18 నెలల నుంచి 21 నెలలలోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఈ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటును 7 శాతం నుంచి 7.25 శాతానికి పెరిగింది. అదే సీనియర్ సిటిజన్లకు అయితే అదనంగా మరో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ లభిస్తుంది. అంటే ప్రస్తుతం




ఈ టెన్యూర్ పై సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.75 శాతం లభిస్తుంది.

రూ.1 లక్ష జమ చేస్తే ఎంతొస్తుంది?

ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారు తమకు మెచ్యూరిటీ తర్వాత ఎంత వస్తుంది అనేది ముందుగానే తెలుసుకుని ఓ అంచనాకు రావచ్చు. ఆన్‌లైన్ ద్వారా లభించే ఎఫ్‌డీ కాలిక్యులేటర్స్ ద్వారా ఎంతొస్తుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం. జనరల్ కస్టమర్ 18 నెలల నుంచి 21 నెలలోపు ఉండే టెన్యూర్ పై రూ.1 లక్ష డిపాజిట్ చేశాడు అనుకుందాం. 21 నెలల టెన్యూర్ ఎంచుకున్నాడు అనుకుంటే అతనికి వడ్డీ రేటు ప్రస్తుతం పెంచిన వడ్డీ 7.25 శాతం వర్తిస్తుంది. దీని ప్రకారం మెచ్యూరిటీ తర్వాత వడ్డీ రూపంలో రూ.13,340 వరకు లభిస్తాయి. అంటే మెచ్యూరిటీ తర్వాత 1, 13,340 వరకు చేతికి అందుతాయి.

అలాగే సీనియర్ సిటిజన్లు ఇందులో రూ. 1 లక్ష డిపాజిట్ చేశారు అనుకుందాం. వారికి వడ్డీ రేటు 7.75 శాతం వర్తిస్తుంది. దీని ప్రకారం చూసుకుంటే మెచ్యూరిటీ తర్వాత వారికి వడ్డీ రూపంలో రూ.14,310 వరకు లభిస్తుంది. అంటే అసలు, వడ్డీ కలిసి మెచ్యూరిటీ తర్వాత రూ.1,14,310 వరకు చేతికి అందుతుంది. అయితే, బ్యాంకులు విధించే వివిధ ఛార్జీలు, ఇతర పన్నుల కారణంగా రాబడిలో కాస్త హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఎఫ్‌డీ చేసే ముందే వీటి గురించి బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకోవడం మంచిది.

నినాదం మార్కెట్


## స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లపై భారీ డిస్కౌంట్లు..!

విజయ్ సేల్స్ వాలెంటైన్స్ డే సందర్భంగా అనేక రకాల ప్రొడక్టులపై ఆకర్షణీయమైన ఆఫర్‌లను అందిస్తోంది. ఈ సేల్‌లో గేమింగ్ స్మార్ట్‌ఫోన్‌లు, హెడ్‌ఫోన్‌లు, బార్డ్ ట్రిమ్మర్లు మరిన్నింటిపై తగ్గింపు అందిస్తోంది. స్మార్ట్‌ఫోన్‌ల నుంచి లేటెస్ట్ గాడ్జెట్‌ల వరకు కస్టమర్‌లు తమ ప్రియమైనవారికి బహుమతిగా అందించవచ్చు. ముందుగా రెడ్‌మి 13సి 5జీ స్మార్ట్‌ఫోన్ ఆకర్షణీయమైన ధర రూ. 10,999 వద్ద అందుబాటులో ఉంది. టెక్ ప్రియులు ఆపిల్ ఐప్యాడ్ 9వ జనరేషన్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఇన్‌స్టంట్ డిస్కౌంట్ సహా ధర రూ. 27,900కు పొందవచ్చు. మీ ప్రియమైనవారికి ఈ ఖరీదైన బహుమతిగా ఇవ్వొచ్చు. బోట్ ఇనిగ్మా ఆర్32 విమెన్ స్మార్ట్‌వాచ్ రూ. 3,199 ధరతో పొందవచ్చు.

పలు గాడ్జెట్లపై అదిరే డిస్కౌంట్లు :

అసూస్ మొబైల్ ROG 6 5జీ గేమింగ్ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ. 77,999 నుంచి రూ. 47,999కి తగ్గింపుతో పొందవచ్చు. బోట్ (Rockerz) 551 ఏఎన్‌సీ హెడ్‌ఫోన్ రూ.2,799 వద్ద కొనుగోలు చేయొచ్చు. రెడ్‌మి బడ్స్ 4 యాక్టివ్‌లో రూ. 999, ఫిలిప్స్ వన్ బ్లేడ్ బీయర్డ్ ట్రిమ్మర్ రూ. 1,199 ఉండగా, ఫిలిప్స్ 1000 సిరీస్ బాడీ ట్రిమ్మర్ రూ. 1,129 ధరకు ఆఫర్ అందిస్తోంది.

## ఇంటికి పంపిస్తున్న దిగ్గజ కంపెనీ.. కారణం ఇదే..!



భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఇంకా ఆర్థిక మాంద్యం భయాలు కొనసాగుతున్నాయి. ఊడుతున్న ఉద్యోగాలే దీనికి నిదర్శనం అని చెప్పొచ్చు. 2023 సంవత్సరం ఆరంభంలో మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు వేలాది సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్ అయితే 10 వేలకుపైగా చొప్పున ఉద్యోగుల్ని ఇంటికి పంపించాయి. ద్వితీయార్థం కాస్త తగ్గినట్లు అనిపించినా.. కొత్త ఏడాదిలో మళ్లీ అవే భయాలు వెంటాడుతున్నాయి. 2024లోనూ పలు కంపెనీలు ఉద్యోగుల్ని లేఆఫ్స్ చేస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 35 వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయినట్లు ఇదివరకే లేఆఫ్స్ ఒక రిపోర్ట్ విడుదల చేసింది.

లేఆఫ్స్‌లో ముఖ్యంగా టెక్ ఉద్యోగులు ప్రభావితమవుతున్నారు. పెద్ద పెద్ద టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకోవడంలో భాగంగానే ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. ఈ ఏడాది కూడా గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్, స్నాప్ చాట్ వంటి సంస్థలు లేఆఫ్స్ చేయగా.. ఇప్పుడు మరో దిగ్గజ టెక్ సంస్థ అదే బాటలో పయనించింది.

ప్రముఖ సిస్కో ఇప్పుడు వేల మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కంపెనీలో 2023 వరకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 84,900 గా ఉంది. ఫిబ్రవరి 14న ఫలితాలు ప్రకటించనున్న నేపథ్యంలో ఆలోగానే ఎంత మంది అనేది తెలిసే అవకాశం ఉంది.


2022 నవంబర్‌లో కూడా సిస్కో కంపెనీ పునర్వ్యవస్థీకరణపై ప్రకటన చేసింది. దాదాపు మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 5 శాతం వరకు ఉద్యోగులు ప్రభావితం అవనున్నట్లు అంచనా వేసింది. అప్పట్లో నోకియా, ఎరిక్సన్ వంటి దిగ్గజ టెలికాం కంపెనీలు నష్టాలతో వేలాదిగా ఉద్యోగుల్ని తొలగించిన సమయంలో ప్రకటన చేసింది. ఇటీవల ఇ-బే, టిక్‌టాక్ కూడా లేఆఫ్స్ ప్రకటించాయి. ప్రముఖ సోషల్ మీడియా యాప్ స్నాప్‌చాట్ మాతృసంస్థ స్నాప్ కూడా తన మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటన చేసింది.

# 6 నెలల్లోనే లక్షకు రూ.20 లక్షలు..

## ఇప్పుడు 1 షేరుకు 20 షేర్లు ఫ్రీ.. దూసుకెళ్తున్న స్టాక్!

TINE AGRO LIMITED

ట్రేడింగ్, డిస్ట్రిబ్యూటర్స్ రంగానికి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరీ స్టాక్ అయిన టైన్ ఆగ్రో లిమిటెడ్ అదరగొడుతోంది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో 2 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. మార్కెట్ ముగిసే సమయానికి లాభాలతో రూ.275.20 వద్ద ముగిసింది. గత ఆరు నెలల్లో ఈ షేరు ధర రూ.13 నుంచి రూ.275కు పెరగడం గమనార్హం. దీంతో ఈ ఆరు నెలల్లోనే ఇన్వెస్టర్లకు 1900 శాతానికిపైగా లాభాలు వచ్చాయి. మరి ఈ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుని మీ వాచ్ లిస్ట్‌లో చేర్చుకోండి.



ఫిబ్రవరి 8వ తేదీన నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ ప్రకారం.. స్టాక్ స్ప్లిట్ చేయనుంది. రూ.10 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరును రూ.1 ఫేస్ వాల్యూ కలిగిన 10 షేర్లుగా విభజించనున్నట్లు కంపెనీ తెలిపింది. అయితే దీనికి సంబంధించి రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయలేదు. లిక్విటిడీ పెంచుకోవడానికి, తమ షేర్లను మరింత మందికి అందుబాటులో ధరల ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం రూ.275గా ఉన్న షేరు ధర 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ జరిగి రూ.27.5గా మారతాయి.

మరోవైపు.. బోనస్ షేర్లను కూడా ప్రకటించింది కంపెనీ. 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపినట్లు బీఎస్ఈ ఫైలింగ్ లో పేర్కొంది కంపెనీ. ఒక్క షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు మరొక షేరును ఉచితంగా అందించనున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించి సైతం రికార్డు తేదీని ప్రకటించలేదు. బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్ కి సంబంధించి రికార్డు తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది.

బీఎస్ఈలో టైన్ ఆగ్రో లిమిటెడ్ షేర్లు 52 వారాల గరిష్ఠ ధర రూ. 275.20గా ఉంది. ఇది శుక్రవారమే నమోదవడం గమనార్హం. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ.6.70గా ఉంది. ఈ నెల 2వ తేదీ నుంచి వరుసగా అప్పర్ సర్క్యూట్ తాకుతోంది. ప్రస్తుతం మార్కెట్ క్యాపిటలైజేన్ రూ.691.12 కోట్లుగా ఉంది. షేర్లు గత ఐదు రోజుల్లో 8.18 శాతంగా పెరిగింది. అలాగే గత నెల రోజుల్లో 51.13 శాతం పెరిగింది. అలాగే గత 6 నెలల్లో చూసుకుంటే ఏకంగా 1916 శాతం పెరిగింది. దీని ప్రకారం ఏడాది క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.20 లక్షలకుపైగా ఉంటుంది. అలాగే గత 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ షేర్లు ఏకంగా 3695 శాతానికిపైగా పెరిగింది.

# పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి







- కళాశాల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ
- శ్రీవాణి కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు
- ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి అని శ్రీవాణి కళాశాల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజ య విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు సో మవారం మండల కేంద్రంలోని స్థానిక సాయిరాం గార్డెన్‌లో శ్రీవాణి జూనియర్ కళా శాల వార్షికో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కా ర్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చే సిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లా డుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్థులు కలలు కనాలి ఆకలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టు దలతో కృషి చేయాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి కళాశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురా వాలని కోరారు. అలాగే కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ వి ద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టపడి ఏకాగ్రతతో చదవాలని తెలుపుతూ ఒత్తిడికి గురైనప్పుడు స్నేహితులతో తల్లిదండ్రుల తో అధ్యాపకులతో చర్చించి ఒత్తిడిని అధిగ మించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా క ళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు వారు ఈ వి ద్యా సంవత్సరం వివిధ క్రీడా పోటీలలో సాధిం చిన విజయాలను వార్షిక నివేదిక లో సమర్పిం చారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కళాశాల టాపర్లుగా నిలవడంతో పాటు స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు, వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేత లు గా నిలిచిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ, రెస్పాండెంట్ రేకులపల్లి శశాంక,డైరెక్టర్ సుష్మ మేడం చేతుల మీదుగా విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమలతో ఆహుతుల ను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రి న్సిపల్ బండారి కమలాకర్,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రక్రియను వేగం పెంచాలి

## పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్

## మహాలక్ష్మి దరఖాస్తులను పరిశీలించిన ఆర్‌డిఓ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రక్రియ వేగం పెంచాలి అని పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్ అధికారులకు ఆదేశిం చారు. ప్రజాపాలనలో దర ఖాస్తు చేసుకున్న మహాలక్ష్మి పథకం దరఖా స్తులను ఆర్‌డిఓ మదన్ మోహన్ స్వయంగా పరిశీలిం చారు. శనివారం మున్సి పల్ పరిధిలోని పలువార్డులలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 5వందల రూపాయలకే గ్యాస్ సిలిం డర్ దరఖాస్తులతోపాటు లబ్ధిదారుల ఆధార్,రేషన్ కార్డ్, గ్యాస్ వినియోగం కంపెనీ పేర్లు ఎల్ పి జి నంబ ర్లు వివరాలను యాప్లో నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని క్షుణ్ణంగా పరిశీలించి యాప్ లో న మోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్,మున్సిపల్ సిబ్బంది అంగ న్వాడి టీచర్లు ఆర్పీలు ఆశ వర్కర్లు తో పాటు పలు వురు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని అని లయన్స్ క్లబ్ అధ్య క్షుడు నోముల శ్రీనివాసరెడ్డి తెలి పారు. ఈనెల 12 సోమవారం మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళా శాలలో లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటిఆసుపత్రి కరీంనగర్ సౌజ న్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి ఆడేపు సమ్మయ్య,కోశాధికారి నవీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజ లందరూ సోమవారం శ్రీవాణి జూనియర్ కళాశాల సుల్తానా బాద్‌లో నిర్వహించు ఉచిత కంటి వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి పరీక్షలు నిర్వహించుకొని,కంటి అద్దాలు అ వసరం ఉన్నవారికి ఉచితంగా రేగుర్తి కంటి ఆసు పత్రి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తారని తెలిపారు.

# పేదవారి కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ఎజెండా ... ఎంపీపీ కొండా శంకర్



**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కొండా శంకర్ పేర్కొన్నారు. శనివారం చిల్లపల్లి గ్రామ పంచాయతీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు ఏడో తేదీ నుండి 15వరకు రోజువారి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా స్పెషల్ ఆఫీసర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతా యని గ్రామాల్లో తాగునీటి సమస్య సానిటేషన్ అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు ముఖ్యంగా ఉండి గ్రామాల్లో పలు అబి వృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని గ్రామాలను అభివృద్ధి దిశలో తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీపీ కొండ శంకర్‌ని స్థానిక ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి- రాజయ్య న్మానించడం జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవి, ఎంపీఓ అరిఫ్,డాక్టర్,సృజన్, పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ, ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి రాజయ్య సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవి ఎంపిఓ అరిఫ్ డాక్టర్ సృజన్ కాంగ్రెస్ నాయకులు ఊదరి లచ్చన్న ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కబ్జాకి గురవుతున్న షాదీఖానా స్థలం కాపాడాలి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లం పల్లిలోని షంషీర్ నగర్ లో ముస్లింలకు కేటాయించిన షాదీఖానా స్థలానికి నకిలీ రెవెన్యూ పత్రాలు సృష్టించి కోర్టులను సైతం తప్పుదారి పట్టించి కబ్జా చేస్తున్న వారిని గుర్తించి సాధికార స్థలాన్ని కాపా డాలని ముస్లిం మైనార్టీ నాయ కులు కోరారు. శనివారం బెల్లంపల్లి ఆర్‌డిఓ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు తప్పులు ప్రతాలను సృష్టిస్తూ కోర్టును సైతం తప్పుదోవ పట్టిస్తూ కోర్టు ద్వారా ఆర్డర్ లు పొంది భూకబ్జాలకు పాల్పడుతు అక్రమ నిర్మాణాలు చేపడుతు షాదీఖానా స్థలం అమ్ముతు న్నారని గతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్,సబ్ కలెక్టర్ లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా బెల్లంపల్లి నూతన ఆర్‌డిఓ భూ కబ్జాదా రుల నుండి బెల్లంపల్లి షాదీఖానా స్థలాన్ని కాపాడి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవా లని ఆర్ డి ఓ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు షాదీ ఖానా స్థలానికి సంబం ధించిన కబ్జాపై పూర్తి విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకొని ముస్లిం సోదరులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అన్వర్ ఖాన్,అఫ్జల్,షరీఫ్,యండి గౌస్,అమానుల్లా ఖాన్,జావీద్ ఖాన్,అఫ్జల్ బాబా,అఫ్జల్ రజ్వి,యండి ఆసిఫ్,యండి జాఫర్,తాజ్ ఖాన్, మహేబూబ్,ఫెరోజ్ ఖాన్,షాదఫ్,యండి సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటిన కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** హైదరా బాద్ లోని గచ్చిబౌలి స్టేడియం క్రీడా మైదానంలో ఈనెల9న జరిగిన 5వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎఆర్ పోలీస్ హెడ్ కాని స్టేబుల్ పూదరి సమ్మయ్య తన సత్తాచాటారు. 45ఏళ్ల విభాగంలో జరిగిన డిస్కస్ త్రోలో అత్యంత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ సాధించారు. అంతేకాకుండా షాట్ పుట్ లోను 4వ స్థానం సాధిం చారు. మంచిర్యాల డిసిపి సుదీర్ రాంనాథ్ కేకన్ తన కార్యాల యంలో శనివారం సమ్మయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు నిత్యం పోలీసులు తమ పని వత్తిడితో బిజి బిజిగా ఉండే ఈరోజుల్లో పోలీస్ హెడ్ కానిస్టే బుల్ సమ్మయ్య జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తి ని చాటి తృతీయ బహుమతి సాధించడం అభినందనీయం అని అన్నారు. బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబు ల్‌గా పనిచేస్తున్న సమ్మయ్య మొదటి నుంచి క్రీడల్లో రాణిస్తు పోలీసు శాఖకు వన్నెతేస్తు న్నారని, జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయి పోటీల్లో అలుపెరుగని గెలుపులతో ముందుకు సాగడం పోలీస్ శాఖ క గర్వకారణమని ఆయన అన్నారు. జాతీయ స్థాయి డిస్కస్ త్రో పోటీల్లో పాల్గొని తన సత్తాచాటి 3వ బహుమతిసాధించడం అభినందనీయం అన్నారు. బెల్లంపల్లి ఎసిపి పంతాటి సదయ్య, ఎఆర్ ఎసిపి మల్లికార్జున్,బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ ఎన్ దేవయ్య,ఎస్సైలు ప్రవీణ్ కుమార్,రమేష్, బెల్లంపల్లి,రామగుండం ఎఆర్ ఎంటిఓలు శ్రీనివాస్,విష్ణు తదితరులు సమ్మయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

# అంగన్వాడీ టీచర్‌లకు అవగాహన సదస్సు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి మండలంలోని తాళ్లగురిజాల రైతు వేదికలో అంగన్వాడి టీచర్ లకు సిడిపిఓ ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ ప్రాజెక్టు మీటింగ్‌లో టీచర్‌లు అందరికి ఐసిడిఎస్ యాక్టివిటీస్,ఇసిసిఇ యాప్,ఎన్ హెచ్‌టిఎస్ యాప్‌ల గురించి వాటి వాడకంపై కూలంకుషంగా వివరించారు. అదేవిధంగా టీచర్‌లకు గ్రోత్ మిషన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు ఎల్ జ్యోతి,ప్రభావతి పలువురు అంగన్వాడి టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణపై

# రైతులతో ఆర్డిఓ సమావేశం



**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** జాతీయ రహదారి నెం.163జీ నిర్మాణము కొరకు చేయు భూసేకరణలో భాగంగా ముత్తారం మండలము లక్కారం గ్రామంలో రైతులతో శని వారం మంథని రెవెన్యూ, డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. లాక్కారం గ్రామ పంచా యతి కార్యాలయంలో భూసేకరణ సంభందించి అవార్డు విచారణ నిర్వహించారు. ఈసమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎన్ఏ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఇట్టి సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆయన నివృత్తి చేసారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, తహశీల్దార్ బి రాజేశ్వరి,మాజీ సర్పంచ్ లలిత-చంద్రమొగిలి, MPTC తిరుమల-తిరుపతి, RI శ్రీధర్, భూ నిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలి




**సిర్పూర్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసిక నిపుణులు శ్రీనివాస్ చారి, వరుణ్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని కౌటాల, చింతల మానేపల్లి మండలాల్లో పదో తరగతి విద్యార్థులకు వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. పరీక్షల సమయంలో తగిన విశ్రాంతి తీసుకుంటూ ఉపాధ్యాయుల సూచనల మేరకు చదవాలన్నారు. పరీక్షలనే భయాన్ని తొలగిం చుకోవాలని అన్నారు. ప్రతిరోజు సమయపాలనతో పరీక్షల కోసం తయారు కావాలని, టెన్షన్ పడోద్దని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పించిన పాఠాలను పరీక్ష పద్ధతిలో చదువుకొని తయారు కావాలన్నారు. పరీక్షల సమయంలో ప్రత్యేక ఆహారపు అలవాట్లను అలవర్చు కోవాలని సూచించారు. ప్రతిరోజు వేలకు నిద్రపోయి ఉదయం వేకువజా మునే నిద్రలేచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతిరోజు సరైన విశ్రాంతి తీసుకుంటూ పరీక్షలకు తయారైతే ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. సోమయ్య, వేకువ ఫౌండేషన్ కన్వీనర్ ఎం. రమేష్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా విద్యా సదస్సు

# విజయవంతం చేయండి

## - దుర్గయ్య, జిల్లా కార్యదర్శి




**సిర్పూర్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని SM గార్డెన్స్ లో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఈనెల 13న మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా బాధ్యులు దుర్గయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, గౌరవ అతిథులుగా డిఇఓ పార్సి అశోక్, డిటిడిఓ ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి హాజరు అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యారంగ సవాళ్లు,- పరిష్కారం దిశగా చర్చ జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సమస్యలు వాటి పరిష్కారం, పోరాటాలు, సంఘ నిర్మాణం, భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. కౌటాల,చింతల మానే పల్లి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సఫల్, ప్రశాంత్, మహేందర్,గౌరవ్ మాట్లాడు తూ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ, అన్ని యాజమాన్యాల గురుకుల, కేజీబీవీ, యుఆర్ఎస్,ఆశ్రమ, ఆదర్శ అధిక సంఖ్యలో హాజరు కావాలని నాయకులు కార్యకర్తలు సకాలంలో హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ పృథ్వి,, రాజన్న పరమేశ్వర్, సంతోష్, ఆరిఫ్, నవీన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దినకర్మకు కాంగ్రెస్ నాయకులు హాజరు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆనంద్ సోదరుడు దేవసాని ఉపేందర్ ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు శనివారం హాజరయ్యారు. ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గెల్లి జయరాం యాదవ్, సిలువేరు సత్య నారాయణ,బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అఫ్జల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న రాజం,మంతెన మల్లేష్,బైరి శ్రీనివాస్,వెంకటస్వామి, మెరుగు రామకృష్ణ, శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రచారం అవాస్తవం పుకార్లను నమ్మద్దు...

## మంథని ఎస్ఐ కిరణ్ కుమార్



**మంథని ఫిబ్రవరి 10( నినాదం న్యూస్)** మంథని పట్టణం మండల ప్రజలు భయాందోళనలకు గురికా వద్దని, పిల్ల లను ఎత్తుకుపోయే మూఠ తిరుగుతుం దని పుకార్లను నమ్మవద్దు అలాగే ప్రచారం చేయవద్దని మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇటీవలే వస్తున్నటువంటి వదంతాలు నమ్మి, ప్రజలు భయభ్రాంతులకు గురికా వద్దని ఆయన తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులుగా సంచరించినట్లయితే వెనువెంటనే 100 కు లేదా 8712656529 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు రక్షణగా ఉందని, అనవసరపు భయాం దోళనలు చెంది ఇతరులను కూడా భయభ్రాంతులకు గురి చేయవద్దని ఆయన కోరారు. పెట్రోలింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు మంథని మొత్తం పహారా కాస్తున్నారని ఆయన వివరించారు.

# నారాయణపూర్‌లో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నారాయణపూర్ లో ప్రమాదవశాస్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమైన విషయం తెలియగానే తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని తక్షణ సహాయం కింద 5వేల రూపాయలు, బియ్యం అందజేశారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో బోగ సుమలత భర్త కీ. శే.రాజు ఇల్లు శనివారం ఉదయం సుమారు 11.30 సమయంలో పూర్తిగా కాలి పోయింది. ప్రమాదం జరిగిన వెంటనే ఫైరింజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. ఇల్లు పూర్తిగా దగ్దమై అపార నష్టం వాటిల్లింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. తాహసిల్దార్‌తోపాటు ఆర్ఐ1 స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఎంపీటీసీ మండల రమేష్

## బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం..

## నిత్యవసర సరుకు లు,దుప్పట్లు అందజేత



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నిలువ నీడ లేక ఆపదలో ఉన్న బాధితురాలకు అండగా నారాయణపూర్ ఎంపిటిసి మండల ర మేష్ నిలిచి,తక్షణ సహాయం క్రింద బాధిత కు టుంబానికి 25 కిలోల బియ్యం,నిత్యవసర సరు కులు,దుప్పట్లు అందజేశారు. ఈ మేరకు మండ లంలోని నారాయణ పూర్ గ్రామంలో జరిగిన అ గ్ని ప్రమాదం ఇల్లు పూర్తిగా నేలమట్టమై మంట ల్లో లక్ష రూపా యల నగదు,వస్తువులు కాలిపో యాయి. వెంటనే స్పందించిన ఎంపీటీసీ తినడా నికి సరిపడా వస్తువులు బియ్యం,చీరలు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బోగె సుమలత భర్త రాజును కోల్పోయి కూలి పని చేస్తూ కష్టాల్లో జీవనం సా గిస్తున్నారు. ఇద్దరు పిల్లలలో పూరి గుడిసెలో ని వాసం ఉంటూ రోజు లాగే ఈ రోజు కూడా కూలి పనికి పోగా సుమారు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రమాదవశాస్తు ఇంట్లో మంటలు చె లరేగి పూర్తిగా వ్యాపించి ఇల్లు మొత్తం దగ్ధమైం ది. చుట్టుపక్కల వారు ఫైర్ ఇంజన్ ఫోన్ చేసి వా రి సహాయంతో మంటలు ఆర్పించారు. కడు పేద రికంలో భర్తను కోల్పోయి జీవనం సాగిస్తున్న భో గే సుమలత ఇల్లు పూర్తిగా దగ్దం కావడం,నిలు వ నీడ లేకుండా ఇద్దరు పిల్లలతో అగమ్యగోచ రంగా ఉన్న సుమలత కుటుంబానికి మానవత దృక్పథంతో మానవతావాదులు స్పందించి కు టుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిం చాలని ఎంపీటీసీ మండల రమేష్ కోరారు.

## తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్రం పెత్తనం సరి కాదు

### సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10( నినాదం న్యూస్ )** కృష్ణా నదిజలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం, కెఆర్ఎంబి కృష్ణా నదిపై ప్రాజెక్టులను పెత్తనం తీసుకోవడాన్ని ఉపసంహరిం చుకోవాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు శనివారం సిపిఐ దామరచర్ల మండల జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగినది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని బిఆర్ఎస్ బిజెపితో మెతక వైఖరి అవలంబించి అధికారం పోయిన తర్వాత ఇవాళ కృష్ణా నది జలాల ప్రాజెక్టలపై బహిరంగ సభ పెట్టడం ప్రజలను తప్పుదారి పట్టించదానికినన్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకం, బ్రాహ్మణ వెల్మల ప్రాజెక్టుని పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనదన్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయని కెసిఆర్ ఇవాళ ఏ రకంగా నల్లగొండలో బహిరంగ సభ పెట్టే హక్కు ఉన్నదా అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీ టన్నల్ కిలోమీటర్ కూడా తొవ్వలేదు దశాబ్దాల తరబడి కరువు దుర్భిక్ష పరిస్థితులతో ఉన్న నల్గొండ జిల్లా ప్రాజెక్టు పూర్తి చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబించిన బిఆర్ఎస్ నిజస్వరూపం ప్రజలకు అర్థమైందన్నారు.సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ఎడమ కాలువ ద్వారా నీరు ఇచ్చి పంట పొలాలను కాపాడాలన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను, 6 గారెంటీలను అమలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాల్వ నీరు లేక బోరు బావులు కింద నష్టపోయిన రైతులని క్షేత్రస్థాయిలో అధికారులు గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చే విధంగా చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ధీరావత్ లింగా నాయక్ ఎండి.సయిద్, జిల్లా యాదగిరి, దామచర్ల మండల సహాయ కార్యదర్శులు శాంతా, కోటయ్య, మహిళా సమాఖ్య నాయకులు దుర్గమ్మ, షమీం, వలపర్ల ఎంకన్న, పుట్టల రాములు పాల్గొన్నారు.



## సిఎంఆర్ ఫ్యామిలీ మాల్ ప్రారంభం

### హాజరైన నటి శ్రీలీల, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికపూడి గాంధీ, ఎమ్మెల్సీ నవీన్







**హైదరాబాద్, ఫిబ్రవరి 10, (నినాదం న్యూస్):** తెలంగాణలో ప్రఖ్యాతిగాం చిన ప్రముఖ స్వర్ణ, వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ ఫ్యామిలీమాల్ తమ మరో ప్రతిష్టాత్మకమైన ఫ్యామిలీ మాల్ను నేడు కూకట్పల్లి, కెపిహెచ్బి, మెట్రోపిల్లర్ నెం. 771 వద్ద ప్రారంభించారు. ఈ మాల్ శనివారం సినీనటి శ్రీలీల, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్సీ నవీన్ చేతులమీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈమాల్షాపింగ్ చేసేవారికి చాలా సౌకర్యంగా ఉందని,5 అంతస్తులు, 30వేల అడుగుల విస్తీర్ణంలో కుటుంబ మంతటకీ షాపింగ్ ఒకోచోట చేసుకునే విధంగా ఉన్నట్లు నటి శ్రీలీల అన్నారు. కూకట్ పల్లి ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో సిఎంఆర్ తమ మాల్ని ఓపెన్ చేయడం అభినం దనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, ఎమ్మెల్సీ నవీన్లు యాజ మాన్యానికి, కస్టమర్లకు అభినందనలు తెలిపారు. బంగారు ఆభరణాలు, డైమండ్ ఆభరణాలు, వెండి వస్తువులు, పట్టు, ఫ్యాన్సీ, హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్ట్రన్ వేర్, టెడిట్స్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్ వేర్, ఎథినిక్ వేర్లతో సహా ఒక్కో విభాగానికి ఒక్కో అంతస్తు కేటాయిస్తూ ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ షాపింగ్ అనుభూతిని ఇస్తూ.. మార్కెట్ ధరల కన్నా తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నామని ఈ షాపింగ్ మాల్ ద్వారా మరో 300 మందికి ఉపాది కలిపిస్తున్నామని సిఎంఆర్ సంస్థ అధినేత అల్లక సత్యనారాయణ తెలిపారు. మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై అద్భుతమైన ఆఫర్లు ఇస్తున్నామని ఆయన చెప్పారు. బంగారు ఆభరణాల తరుగుపై ఫ్లాట్ 50శాతం తగ్గింపు, 30 గ్రాములు పైబడిన బంగారు ఆభరణాల కొనుగోలుపై (ఒక బిల్ పైన ఒక బంగారు వస్తువు తీసుకున్న వారికి మాత్రమే) ఆఫర్లను ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వేడుకకు ఇంతటి ఘనవిజయం చేకూర్చినం దుకు కస్టమర్లకు మరియు పోలీస్ శాఖ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టంగూర్ రైతు ఉత్పత్తి దారుల సంఘాన్ని సందర్శించిన కలెక్టర్







**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 10( నినాదం న్యూస్):** కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెం శివారులోని రైతు ఉత్పత్తి దారుల కంపెనిని శనివారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించారు.రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ని పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న నిమ్మకాయ, కూరగాయలు మార్కెటింగ్ విధానం, నిమ్మకాయ ఓరుగుల తయారీ విధానం, కస్టమ్ హైరింగ్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, ఇన్ పుట్ షాపులో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు చేస్తున్న విధానంను మరియు భవిష్యత్ లో చేయబోయే నిమ్మకాయ పచ్చడి,



నిమ్మకాయ జ్యూస్, నిమ్మకాయ పీల్స్ తయారీ గురించి తెలుసుకున్నారు, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లు కలిసి ఇక్కడ కట్టంగూర్ ఎఫ్ పి ఓ లో చేస్తున్నా విధానం బాగుంది, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్న అవకాశాలు మీకు ఇస్తాం అని అన్నారు, దీనితో పాటు కూరగాయలు, పండ్లు వ్యర్ధాలతో ఎరువులు తయారీపైన దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ ఎఫ్ పి ఓ జిల్లాలోని అన్ని ఎఫ్ పి ఓ లకు మోడల్ గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ , జిల్లా వ్యవసాయం అధికారి శ్రవణ్ కుమార్, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సంగీత లక్ష్మి, జిల్లా డి ఆర్ డి ఓ కాళిందిని, జిల్లా నాబార్డ్ డీజీఎమ్ వినయ్ కుమార్, శ్రామిక్ , నకిరేకల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ , వ్యవసాయ అదికారులు శ్రీనివాస్, గిరిప్రసాద్,, జానిమియా, కట్టంగూర్ అడ్వైసర్ మరియు నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహ రెడ్డి, కట్టంగూర్ చైర్మన్ చౌగోని సైదమ్మ , చైర్మన్ రమేష్, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు నంద్యాల అనంత రెడ్డి, బోల్లేపల్లి శేఖర్, పాల్వాయి లింగారెడ్డి, ధర్మారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలి

### -ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10(నినాదం) :** భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శనివారం నాడు తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్హాల్ నందు ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయా లని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలి యజేసారు.ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవు తున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సిఐ వెంకటేశ్వర్లు, మణుగూరు సీఐ రమాకాంత్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం 2టౌన్ సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం సినిమా

## దేవర చిత్రంలో శృతి మరాటే..



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## శ్రద్దాదాస్ అందాల ఆరబోత



అటు హిందీలోనూ, ఇటు దక్షిణాదిలోనూ బిజీగా వున్న నటీమణుల్లో శ్రద్ధ దాస్ ఒకరు. 2008లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' అనే తెలుగుసినిమాతో వెండితెరపైకి ఆరంగేట్రం చేసిన శ్రద్ధ దాస్ ఇప్పటివరకు సుమారు 40 సినిమాలకిపైగా వివిధ భాషల్లో చేసింది. అందులో ఎక్కువగా దక్షిణాదికి చెందినవే. సినిమాలతో పాటుగా శ్రద్ధ కొన్ని వెబ్ సిరీస్ లలో కూడా నటించింది. మాస్ కమ్యూనికేషన్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రద్ధ దాస్ ఎప్పుడూ సామజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన అభిమానులకి అప్పుడప్పుడు స్పెషల్ ఫోటోషూట్ చేస్తూ కనువిందు చేస్తూ ఉంటుంది. ముంబైలో పుట్టి, అక్కడే పెరిగిన శ్రద్ధ దాస్ తల్లిదండ్రులు బెంగాల్ కి చెందిన వారు. అందుకే చిన్నప్పుడు ఎక్కువగా బెంగాల్ వెళుతూ ఉండేదానిని అని చెపుతూ ఉంటుంది శ్రద్ధ దాస్.


## మెగాస్టార్కు గవర్నర్ అభినందనలు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనంగా సన్మానించారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పద్మవిభూషణ్ వరించిన సందర్భంగా చిరంజీవికి రాజ్భవన్లో సన్మాన కార్యక్రమం జరిగింది. తన సతీమణి సురేఖతో కలిసి రాజ్భవన్ వచ్చిన చిరంజీవి గవర్నర్ని మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం గవర్నర్ దంపతులు చిరంజీవికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సితార పేరుతో నకిలీ ఇన్స్టా

### పోలీసలకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం



సూపర్స్టార్ మహేశ్బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్స్టాగ్రామ్లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్టైన్మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్తో అలరించింది.

## గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి



బాలీవుడ్ విలక్షణ నటుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోల్కతాలోని అపోలో ఆసుపత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్యం విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి1976లో మృగయా చిత్రంతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయన ఖాతాలో మరో రెండు జాతీయ అవార్డులు కూడా ఉన్నాయి. తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలో లీలాధర స్వామిగా నటించారు. తాజాగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741